# నాలుగు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్

-భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



2లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 24, ఏప్రిల్ 2023 16 పేజీలు

# వడగండ్ల వానకు..

# అన్నదాత ఆగం

- గాలి దుమారానికి లేచిపోయిన పరదాలు
- కల్లాలలో తడిసి ముద్దయిన వడ్లు
- నేల రాలిన మామిడి కాయలు
- అయోమయంలో అన్నదాతలు



వివరాలు లోపలి పేజీల్లో...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం కురిసిన వడగండ్ల వానకు రైతులు అతలాకుతలమయ్యారు. ఈదురు గాలులకు వడ్లు రాలిపోయాయి. కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయిపోయాయి. కుప్పలు పోసిన వడ్ల రాసులపై కప్పిన పరదాలు గాలి దుమారానికి లేచిపోయి వడ్లు పూర్తిగా తడిసిపోయాయి. వడగండ్లవానకు మామిడి కాయలు పూర్తిగా రాలిపోయి రైతులు నష్టపోయారు. గత నెలలో కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు ఎలాంటి పరిహారం ప్రభుత్వ పరంగా అందక ముందే మళ్లీ వడగండ్ల వాన పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.





# మరో 20 ఏళ్లు బిఆర్ఎస్‌దే అధికారం

- ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి
- ఈనెల 25న నియోజకవర్గస్థాయి ప్లీనరీ

-ఎంపి బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రజల భాగస్వామ్యంతో అత్యంత నిరాడంబరంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సంబురాలు నిర్వహించాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, జిల్లాపార్టీ అధ్యక్షులు, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి ముందుగానే ఏప్రిల్ 2 5 న పట్టణంలోని కౌండిన్య

# పకడ్బందీగా వీజీటి సెట్ పరీక్ష

నడిగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన విటిజి సెట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష జరిగింది. ఉదయం 10 గంటలకే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థులను తనిఖీలు చేసి కేంద్రాల్లోకి పంపారు. ఓఎంఆర్ పద్ధతిపై ప్రవేశ పరీక్ష జరిగింది. 4వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కావడంతో ఓఎంఆర్‌పై ఏ విధంగా బబ్లింగ్ చేయాలో ముందుగానే ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. బబ్లింగ్ సక్రమంగా చేయకపోతే విద్యార్థులు

2లో..





- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలు
- 87.7 శాతం విద్యార్థుల హాజరు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్‌సీవో

# ప్రమాదాలను నివారించాలి

బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించిన ఎస్పీ

మునగాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకుపాముల గ్రామం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాద బ్లాక్ స్పాట్స్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ వద్ద



2లో...

## పకడ్బందీగా విటిజి సెట్ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

నష్టపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తుగానే అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగిన ఏర్పాటుల్లు చేశారు. విద్యుత్, మంచి నీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 40 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పకడ బ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు నల్లగొండ రీజియన్ సమన్వయ అధికారిణి హెచ్. అరుణకుమారి తెలిపారు. నల్లగొండ జిల్లాలోని 22 పరీక్షా కేంద్రాల్లో 9382 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 8728 మ ంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. 654 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 93 శాతం విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలోని 11 పరీక్షా కేంద్రాల్లో 5098 మంది విద్యార్థులకు గాను 3850 మంది హాజరయ్యారు. 1248 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 75.5 శాతం విద్యార్థులు హాజరైనట్లు ఆర్‌సీవో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 7 పరీక్షా కేంద్రాల్లో 2279 మంది విద్యార్థులకు గాను 2121 మంది విద్యార్థులు హాజరయ్యారు. 158 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 93.1 శాతం విద్యార్థులు హాజరైనట్లు ఆమె పేర్కొన్నారు. మూడు జిల్లాలోని 40 పరీక్షా కేంద్రాల్లో 16759 మంది గాను 14699 మంది విద్యార్థులు హాజరయ్యారు. 2060 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 87.7 శాతం విద్యార్థుల హాజరు శాతం నమోదైనట్లు ఆమె తెలిపారు. అదే విధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 8408 మంది బాలురకు గాను 7386 మంది హాజరు కాగా 1022 మంది గైర్హాజరయ్యారు. 8351 బాలికలకు గాను 7313 హాజరు కాగా 1038 మంది గైర్హాజరైనట్లు ఆర్‌సీవో తెలిపారు. బాలురు 87.8 శాతం ప్రవేశ పరీక్షకు హాజరు కాగా బాలికలు 87.6 శాతం పరీక్షకు హాజరయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం, సాంఘిక స ంక్షేమ డిగ్రీ కళాశాల, చివె ్వంల గురుకుల కళాశాల పరీక్షా కేంద్రాలను ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని చీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించారా లేదా అనే విషయమై ఆరా తీశారు. 5వ తరగతి ప్రవేశానికి ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒక్కసారి 5వ తరగతిలో జాయిన్ అయితే 10వ తరగతి వరకు అదే పాఠశాలలో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ప్రారంభానికి ముందు ఇన్విజిలేటర్లకు పలు సూచనలిచ్చారు. పరీక్ష నిర్వహణలో పాటించాల్సి న నియమ నిబంధనలను తెలియజేశారు.

## మరో 20 ఏళ్లు బిఆర్ఎస్‌దే అధికారం

(మొదటి పేజీ తరువాయి..)

ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆరోజు పండుగ వాతావరణం ఉండేలా గులాబీమయం చేయాలని సూచించారు. గ్రామ గ్రామాన పార్టీ గద్దెలకు రంగులద్దాలని, జెండాలు ఆవిష్కరించాలన్నారు. ప్రజలతోపాటు పార్టీకి చెందిన అన్ని విభాగాల నేతలను, కార్యకర్తలను భాగస్వామ్యం చేయాలని, పార్టీ గొప్పతనాన్ని, ప్రభుత్వపథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అంశాలవారీగా నేతలు ఉపన్యాసాల ద్వారా వివరించాలన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం మోసపూర్తి వైఖరిని ప్రజలకు వివరించాలన్నారు. ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ తీర్మానాలు చేయాలన్నారు. మరో 20 ఏళ్లపాటు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని వారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు యరగాని గురవయ్యగౌడ్, ఒరుగంటి నాగేశ్వరరావు గాయత్రి, భాస్కర్, అట్లూరి మంజుల హరిబాబు, కుంట ఉపేంద్ర, సైదులు, ఆసా ్మనజీర్, ఫణికుమారి, ఎడ్ల విజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలను నివారించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రమాదాలను నివారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాల బారిన పడి ఎవరూ ప్రాణాలు కోల్పోవద్దని అందు కోసం రోడ్డు భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌హెచ్ఎఐ, జిఎంఆర్ శాఖలతో సమన్వయంగా పనిచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఏ సమయంలో నమోదు అవుతున్నాయి. ఎక్కువగా ఏ మార్గం వాడడం వల్ల ప్రమాదాలు సంభవిసు ్తనా ్నయి అనేది గుర్తించి జాతీయ రహదారుల వెంబడి గల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని వారిలో అవగాహన కల్పించాలని కోరారు. వేసవి కాలం కావడంతో పశువులను రోడ్లపైకి రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ వీరరాఘవులు, ఎస్ఐలు లోకేష్, ఏడుకొండలు ఉన్నారు.



## అకాల వర్షంతో ఆగమాగం

**కోదాడ రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పలు రకాల నష్టాలకు కారణమై రైతులకు కన్నీటిని మిగిల్చింది. కోదాడ పిఏసిఎస్ ఆధ్వర్యంలో తమ్మర గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా వర్షపు నీటిలో మునిగిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా మండల పరిధిలోని నల్లబండగూడెం,



గుడిబండ, కాపుగల్లు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కాపుగల్లు గ్రామంలో మామిడి తోటలో కోతకు సిద్దంగా ఉన్న మామిడి కాయలు వేలకొద్ది రాలిపోయి మామిడి రైతులకు కన్నీటిని మిగిల్చాయి. చేతికి వచ్చిన పంట నోటికి దక్కకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పట్టణంలోని పలు వార్డుల్లో, పలు గ్రామాల్లో వడగండ్ల వాన కురిసింది. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఈదురుగాలులకు ఒక చెట్టు కూలి ఆటోపై పడడంతో పాటు పలు వార్డుల్లో చెట్లు నేలకొరిగాయి. మండల పరిధిలో ఏ మేరకు నష్టం జరిగిందనేది విచారణ చేస్తామని రెవిన్యూ అధికారులు చెబుతున్నారు.

## నాలుగు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుంది

### -భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**గుండాల, ప్రభాతవార్త :**

మరో నాలుగు మాసాలలో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ రాబోతుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో క్రర్రి కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గుండాల మండలాన్ని నా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. బీఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి కాదని, ప్రపంచ రాష్ట్ర సమితి పెట్టినా మాకు అభ్యంతరం లేదని కష్టపడి పండించిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రంగారెడ్డి, భువనగిరి, నల్గొండ మీదుగా ఖమ్మం జిల్లాలపై చేరుతుందని ఆలేరు నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కసరత్తులు చేస్తున్నామని అన్నారు. ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పీసీసీ సభ్యులు అండెం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల రాజారత్నం, నాయకులు,కోలుకోండ యాదిగిరి, కొండూరి విశాలక్ష్మి, డా.వెంకన్న, పొన్నా నరేష్, పొన్నగాని నారాయణ, ఏమిడి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### -భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**గుండాల, ప్రభాతవార్త :**



ధాన్యం కొనుగోలును వేగవంతంగా చేపట్టాలని, అందుకు అవసరమైన కార్యాచరణను తక్షణమే చేపట్టాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన గుండాల మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని ఆయన విమర్శించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో క్వింటాల వరిధాన్యానికి రూ.3వేల మద్దతు ధర కల్పిస్తుందని ఇందులో అవాస్తవం అయితే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని సవాళ్ళు విసిరారు. ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ధాన్యం కొనుగోళ్ళను సకాలంలో వేగవంతం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో పంట రుణాలను మాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకుందని అన్నారు. రైతుల పట్ల కేసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏకకాలంగా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పీసీసీ సభ్యులు అన్నెం సంజీవరెడ్డి, నాయకులు ఏలూరు రామిరెడ్డి, వంగపల్లి బాలరాజు, కుమ్మరికుంట్ల రాజారత్నం, వీరసరపు యాదగిరి, డాక్టర్ వెంకన్న, పొన్నగాని నారాయణ, పొన్న నరేష్, లింగాల భిక్షం, బంటూరి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సబండ కులాలకు ప్రాధాన్యత

### ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

**ఆలేరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

సబండ వర్గాల కులాలకు ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ క్రిష్ణయ్య ముదిరాజ్ విగ్రహ



ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయన ఆశయ సాదనకు మనందరము కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్‌పీటీసీ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, కొలనుపాక గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ గందమాల అశోక్, ముదిరాజ్ సంఘం జిల్లా అద్యక్షులు కొలుపుల హరినాథ్, మహిళా జిల్లా అద్యక్షులు ఝాన్సీ రాణి, కొలనుపాక ముదిరాజ్ సంఘం అద్యక్షులు గడ్డం సిద్దులు, సిద్దిరాజ్, గుర్రాల బాలకృష్ణ, గుర్రాల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌరవ్ సంఘీ జన్మదిన వేడుకలు

కోదాడ రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక వాసవి భవన్‌లో ఆదివారం వార్త పత్రిక ఈడీ గౌరవ్ సంఘీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ ఆర్‌సి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుల్లో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ నాయకులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రికా రంగంలో రెండు దశాబ్దాలకు పైగా నిజాయితీ, నిబద్ధతతో పత్రికను నడిపే ఘనత సంఘీ కుటుంబానిదేనన్నారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ పత్రికను నడిపిన ఘనత వారిదేనన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం ప్రపంచక వార్తలను కరోనా కష్టాలను ప్రమరించి పంపిణీ చేసిన ఘనత వార్త పత్రికదేనన్నారు. గౌరవ్ సంఘీ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో



జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, కోశాధికారి గరిణె శ్రీధర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి రాజశేఖర్, స్వర్ణభారతి ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు యాదా సుధాకర్‌రావు, వెంపటి ప్రసాద్, పబ్బ గీత, ఒరుగంటి రమ, కొండూరు మాధవి, దోగుపర్తి హైమావతి, బండారు శ్రీనివాసరావు, శంకర్‌రావు, సేకు శ్రీనివాసరావు, పైడిమర్రి సతీష్, భరత్ నవీన్, ఇమ్మడి చక్రవర్తి, వంగవీటి భరత్‌చంద్ర, తవిడిశెట్టి నాగేశ్వరరావు, రాయపూడి మధు, గన్నవరపు రాజశేఖర్, దివ్వెల రామారావు, రేడియో రవికుమార్, కోదాడ ఆర్‌సి ఇంచార్జ్ వంగవీటి శ్రీనివాసరావు, రిపోర్టర్లు రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# పండుగను తలపించేలా ప్లీనరీని విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 25న టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న ప్లీనరీని విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ శ్రేణులు వార్డుల వారీగా డప్పు వాయిద్యాలతో మామిడి తోరణాలతో గులాబి జెండాను ఆవిష్కరించాలన్నారు. అనంతరం ప్లీనరీకి తరలిరావాలని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 9 స ంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్



నేతృత్వంలో జరిగిన పలు అభివృద్ధి అంశాలపై ప్లీనరీలో చర్చ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో జరిగిన స ంక్షేమ పథకాల అమలుపై పలువురు వక్తలు శ్రేణులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అందుకే దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లోని ప్రజలు టిఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు తమ రాష్ట్రాల్లో కూడా అమలు జరగాలని ఆకాంక్షిసు ్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుంకర అజయ్ కుమార్, శీలం సైదులు, కవిత ొరెడ్డి, సత్యబాబు, ఆంజ నేయులు, వెంకటేశ్వర్లు, బట్టు శివాజి, తుమ్మలపల్లి భాస్కర్, చందు నాగేశ్వరరావు, బెజవాడ శ్రవణ్, వేనేపల్లి వెంకటేశ్వరరావు, గింజుపల్లి రమేష్, సత్యవతి, నయీం, ముస్తఫా, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ద్వైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

అనంగిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ద్వైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కోదాడ వారిచే ద్వైత సిద్ా ంత భగవద్గీత ప్రచారం, సాంద్ర సిందూ వేదం సారాంశ గ్రంధాలను ప్రచారం నిర్వహించారు. ఆత్మ, పరమాత్మ, జీవాత్మ అను మూడు ఆత్మ వివరాలు తెలుసుకొనుట వలన మద్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని త్రైత సిద్ధాంతం ఉద్దేశ్యాలను ప్రజలకు వివరించారు. సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి ప్రజల మధ్య ఉన్న అసమానతలను తొలగించడానికి సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని, దైవభక్తిని పెంపొందించడానికి త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోటు వెంకటేశ్వర్లు, ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, ఉల్లి అరుణ, చల్లా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలు - రైతులకు కష్టాలు

అనంతగిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా ప్రకృతి వైపరీత్యాల వలన అకాల వర్షాలతో రైతులు అనేక కష్టనష్టాలను చవిచూస్తున్నారు. ఒక వైపు వరి పంట నష్టంతో మరో వైపు మామిడి తోటల్లో మామిడి కాయలు ఈదురుగాలులకు రాలి పోవడంతో రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోవాల్సి న పరిస్థితి ఏర్పడిందని పలు గ్రామాల్లో రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. మండల వ్యాప్తంగా పంటలు చేతికిరావడంతో అకాల వర్షాలతో ధాన్యం మొలకెత్తి నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# బాటసారులకు భోజనం ప్యాకెట్ల పంపిణీ

కోదాడ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో గరిడేపల్లి బుచ్చిరామయ్య, లక్ష్మణ్‌రావు, హనుమంతరావు, శ్రీనివాసరావుల తల్లి గరిడేపల్లి అనసూర్యమ్మ జ్ఞాపకార్థం ఆదివారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా పేదలు, బాటసారులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్ట్రిక్టు ఇంచార్జి ఆఫీసర్ పబ్బా గీత, డిస్ట్రిక్టు ఆఫీసర్ ఒరుగంటి రమాదేవి, దోగుపర్తి హైమావతి, కొండూరు మాధవి, పైడిమర్రి సతీష్, చల్లా లక్ష్మీనర్సయ్య, దేవరశెట్టి శంకర్‌రావు, కొండ్లే రవి, దోగుపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థల కళాకారుడు గుంటి పిచ్చయ్యకు సన్మానం

మునగాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



రంగస్థల కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్యను ఆదివారం సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఇటీవల నాగపూర్‌లో ఎస్ఎస్ఎస్ ఆర్ట్ థియేటర్ సత్య జిత్రేయ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటక పోటీలలో గుంటి పిచ్చయ్య మహారధి కర్ణ ఏకపాత్రాభినయానికి ప్రథమ బహుమతి గెలుపొందిన సందర్భంగా వేమూరి సత్యనారాయణ వారి నివాసంలో పిచ్చయ్యను ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ముడుంబై శేషాచార్యులు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మ చిన్న వెంకన్న, చెరువుపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం యాదా శ్రీనివాసరావు, రాణి దంపతుల కుమారుడు యాదా విజయ్‌కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో విద్యార్థు లకు అల్పాహారం, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టిన రోజును అనాధా శ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్ట్రిక్టు ఇంచార్జి ఆఫీసర్ పబ్బా గీత, దోగుపర్తి హైమావతి, చల్లా లక్ష్మీనర్సయ్య, రంగా కోటేశ్వరరావు, దోగుపర్తి శ్రీనివాసరావు, ముక్క సుశీల తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు

కోదాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుడు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపిపి చింత కవితరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి సమాజంలో పేరుకుపోయిన వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు అన్నారు. దళిత బహుజన, గిరిజన, మహిళల, అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కుల, వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అనుభవ మంటపం వ్యవస్థను ఏర్పాటు చేసి సబ్బండ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించి పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలనకు పునాదులు వేశారని, ఆయన జయంతిని అధికారకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కాసాని వెంకటేశ్వర్లు, శెట్టి సురేష్‌నాయుడు, ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు గంటా శ్రీనివాసరావు, మహ్మద్ సలీం, హస్సన్‌అలీ, సీనియర్ అసిసెంట ంట్ వెంకన్న, సైదులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడు

అనంతగిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



12వ శతాబ్దంలో కర్ణాటక రాష్ట్రంలో అవతరించిన బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ వివక్షలు లేని సమసమాజ స్థాపనకు అపారమైన కృషి చేసిన సమతా మూర్తి అని, గొప్ప దార్శనికుడు అని ఎంపిపి చుండూరు వెంక ొటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ బసవేశ్వర మహరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహాలు, సతీసహగమనం, వితంతు దాస్యత్వం వంటి వాటికి వ్యతిరేకంగా పోరాడాడని, భారతీయ ఆధ్యాత్మిక ప్రపంచంలో వీరశైవం స్థాపించి మతాన్ని విప్లవీకరించాడన్నారు. బ్రాహ్మణ కన్యకు దళిత యువకుడికి తలపెట్టిన వివాహాన్ని బసవేశ్వరుడు ప్రోత్సహించాడని, నూతన సామాజిక సంస్కరణ విప్లవానికి పలికిన బసవేశ్వరుని పంథా నేటికీ అనుసరనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయంలో బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జానకిరాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు 450 మంది విద్యార్థుల హాజరు

**నడిగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నడిగూడెం గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో నిర్వహించిన విటిజి సెట్ ప్రశాంతంగా జరిగింది. 480 మంది విద్యార్థులకు గాను 450 మంది విద్యార్థులు హాజరైనట్లు 30 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరిగింది. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ బి. కవితారాణి, ఉపాధ్యాయులు ఎస్. రజిని, సిహెచ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరిస్తా

**నడిగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో వసుధ ఎన్‌జీవో అమెరికా వారి సౌజన్యంతో వ్యవస్థాపకులు కదలి కృష్ణ, ఆసిఫాబాద్ ఎస్పీ కొల్లు సురేష్ కుమార్ సహకారంతో ఆదివారం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కోఆర్డినేషన్ సభ్యులైన టి. ఉమ, జె. కిరణ్‌కుమార్ లక్ష రూపాయలు విలువ చేసే కుట్టుమిషన్లను విరాళంగా ప్రకటించగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ తెల్లబెల్లిని పోలీస్ దత్తత గ్రామంగా ఎంచుకున్నట్లు, గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అంది స్తామన్నారు. తాను జన్మించిన గ్రామాభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానన్నారు. కావాల్సిన సౌకర్యాల కల్పనకు సహకరిస్తానన్నారు. కుట్టుమిషన్లు పంపిణీ చేయడం పట్ల మహిళలు హర్షం ప్రకటించారు. దాతలను అభినందించారు. జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్పీ సోమిరెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, మాజీ ఎంపిటిసి నలమాద నారాయణరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు లాల్‌మహ్మద్, బడేటి శ్రీనివాస్, చుక్కా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

**నడిగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతం ప్రచారం చేయాలని కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు. మండలంలోని తెల్లబెల్లి, చెన్నకేశవాపురం గ్రామాల్లో ఆదివారం శక్తి కేంద్రాల బూత్ కమిటీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్‌లలో పని విభజన పట్టికలను తయారు చేశారు. బూత్ కమిటీ సభ్యుల బాధ్యతలను తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నందున గ్రామాల్లో అర్హులకు అందేలా చూడాలన్నారు. ముందుగా పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, ఉపాధ్యక్షుడు రౌతు జగన్, చల్లా శ్రీనివాస్, మహేష్ నరేష్, నాగరాణి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు అనుమతులు లేకుండానే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు

**మునుగోడు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



కబ్జాలు చేయడానికి ఏ స్థలమైనా సరే అది చెరువు కుంట అయినా మందిర స్థలమైనా చివరకు స్మశానవాటికైనా ఏదైనా సరే కబ్జాదారులకు ఆ భూమిని కబ్జా చేయడమే లక్ష్యంగా మునుగోడు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల పక్కన ఆవాస గ్రామమైన లక్ష్మీదేవిగూడెం వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన స్థలం ఉంది. అందులో కొంత స్మశానవాటిక కోసం మైనార్టీలు వినియోగిస్తున్నారు. అయితే మసీదు కమిటీ పేరుతో కొంత మంది కుమ్మక్కై ఎలాంటి అనుమతులు లేకుండా స్మశానవాటిక స్థలాన్ని పూర్తిగా కబ్జా చేశారు. కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి అద్దెకు ఇచ్చేందుకు మొదలుపెట్టారు. అక్రమంగా చేస్తున్న ఈ నిర్మాణాలను కొంత మంది తమ ఆధీనంలో ఉంచుకోవడం జరుగుతుందని గమనించి స్థానిక మైనార్టీలు రంజాన్ పవిత్ర వేడుకల్లో మసీదు కమిటీని ప్రశ్నించగా వాగ్వివాదాలు జరగడంతో స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేయగా మసీదులో జరిగి గొడవలు సద్దుమణిగినట్లు సమాచారం.

## ఇంటింటికి టిడిపి కార్యక్రమం

**కనగల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ల ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలోని శేరిలింగోటం గ్రామంలో ఇంటింటికి టిడిపి, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎల్‌వి యాదవ్ మాట్లాడుతూ ఇంటింటికి టిడిపి కార్యక్రమం ద్వారా టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మార్పీ ప్రాజెక్టు ద్వారా కనగల్ మండలానికి పూర్తి స్థాయిలో తాగు, సాగు నీటిని అందించిన ఘనత టిడిపిదేనన్నారు. కెసిఆర్ ఎనిమిదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కూపంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి అవకాశం కల్పించి అధికారం అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్‌కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బక్కతోల ఇస్తారి, దోటి సైదులు, మహేశ్వరం గోపాల్, చెన్నగోని కాశయ్యగౌడ్, కన్నెబోయిన భిక్షం యాదవ్, పాలకూరి వీరయ్య, దాడి మధుసూదన్‌రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన సిపిఐ ప్రచార పాదయాత్ర

**మర్రిగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**




పేద ప్రజలు సమస్యలు పరిష్కరించాలని, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్‌లో ప్రారంభమైన ప్రచార పాదయాత్ర ఆదివారం మండల పరిధిలోని ఇందుర్తి గ్రామానికి చేరుకుంది. సిపిఐ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పాదయాత్ర బృందానికి స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్లు ఇవ్వాలని, నిరుపేద దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాలని కోరుతూ సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడగోటి వెంకటేష్, ఏర్పుల శివ, నందిని, రజిని, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు విరిగిపడిన చెట్లు

**నడిగూడెం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు, అకాల వర్షానికి పలుచోట్ల చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. నడిగూడెంలో ఉన్నత పాఠశాల సమీపంలో భారీ చెట్టు కొమ్మ విరిగి రోడ్డుకు అడ్డంగా పడడంతో స్థానిక యువకులు ఏపూరి సుధీర్, పలువురు రోడ్డుకు అడ్డంగా లేకుండా తొలగించారు. లేని పక్షంలో రాకపోకలకు ఇబ్బందిగా మారేది. అదే విధంగా మండలంలోని రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం తదితర గ్రామాల్లో పలుచోట్ల చెట్లు, కొమ్మలు విరిగి పడ్డాయి. అకాల వర్షం రావడంతో కల్లాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా రైతులు ధాన్యపు రాశులపై పట్టాలు కప్పారు. ధాన్యం తడవకుండా చర్యలు తీసుకున్నారు. రెండు రోజులుగా వీస్తున్న ఈదురుగాలులు, అకాల వర్షాలకు రైతులు తగిన జాగ్రత్తలు చేపట్టారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు నిర్వాహకులకు సూచిస్తున్నారు. ఎప్పటి ధాన్యాన్ని అప్పుడు మిల్లులకు తరలించాలని సూచిస్తున్నారు.

## ఈటెల రాజేందర్‌కు మేము పెట్టిన రాజకీయ భిక్ష

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

ఈటెల రాజేందర్‌కు మేమే రాజకీయ భిక్ష పెట్టామని టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల్లో రూ. 25 కోట్లు తీసుకుని టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయాడనడం తగదని, నిరంతరం కెసిఆర్ మీద ప్రజా పోరాటం చేయగల వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. ముస్లిం పార్టీని బి టీమ్‌గా చేసుకుని దేశవ్యాప్తంగా వాళ్ల అభ్యర్థులను పెట్టి బీహార్‌లో, ఇతర రాష్ట్రాల్లో బిజెపి అధికారం లోకి వచ్చిందన్నారు. బీ టీమ్ ఆలోచన బిజెపిదేనన్నారు. టిఎస్ పిఎస్‌సి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు లక్ష రూపాయలు ఖర్చుల కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సదస్సు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహాత్మ గాంధీ యూనివర్సిటీలో ఈ నెల 28న జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమళ్ల శంకర్, మణికంఠ, కోడి శ్రీజ, సుజాత, ముక్కామల్ల శ్రీనివాస్, కత్తుల జయచందన్, కొండ ప్రసాద్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన వడ్లను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి**



**కేతేపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

అకాల వర్షానికి తడిసిన వడ్లను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టపడిన రైతులు పండించిన పంట ఒక్క గంటలో తడిసి పోవటం వలన రైతులు మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నల్లగొండ యాదాద్రి భువనగిరిజిల్లాల ఇంచార్జి అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దీనిలో పాల్గొన్నవారు టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసుఫ్ జాని, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కోట పుల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు భయ ముత్తయ్య, లక్ష్మయ్య, కరుణాకర్, నర్సయ్య, వీరమల్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్యను పరామర్శించిన అమిత్‌రెడ్డి

చిట్యాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



చిట్యాల పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు, చెరువుగట్టు దేవాలయ డైరెక్టర్ బూరుగు కృష్ణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం రాత్రి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు, మాజీ ఎంపిటిసి సభ్యుడు గుండెబోయిన సైదులు, కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కలకోటి పెంటారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆదివారం మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై పెంటారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ గోలి గణేష్, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు ఏనుగు సుధాకర్‌రెడ్డి, అంశల సత్యనారాయణ, కర్నాటి మల్లారెడ్డి, గోలి మహేష్, చెరుకు నాగరాజు, చెరుకు నర్సింహ, ఆరూరి నర్సింహ, చిరగోని శ్రీశైలం, కూరాకుల సుధీర్, కంచుకొమ్ముల శివ, గోలి నరేష్, అంశల శ్రవణ్, ఉమ్మెంతల శివ, రూపని అజిత్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలకు డిసిసిబి బ్యాంకు బ్రాంచి మంజూరు

చిట్యాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త




చిట్యాల పురపాలికలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చిందని డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, చిట్యాల సింగిల్‌విండో చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటుతో రైతులకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందనున్నట్లు తెలిపారు. మరో మూడు నెలల్లో చిట్యాలలో బ్యాంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకు ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గుండ్రాంపల్లి సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు యాదవ్, డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు వెంకటాపురంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. సీసీ రోడ్డు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, సిమెంట్, కంకరతో పాటు కంకర పొడి (డస్టు)ను వాడి పనులు చేపడుతున్నాడని ఆరోపించారు. నిర్మాణ పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్ తనకు ఇష్టం వచ్చిన విధంగా సీసీ రోడ్డును వేస్తున్నాడన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన బెదిరిస్తున్నారని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించకపోవడంతో సీసీ రోడ్లు నాణ్యత లేకుండా తొందరగా పగుళ్లు రావడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆయన వాపోయారు. వెంటనే దీనిపై విచారణ జరిపి అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామస్తులు చిర్రబోయిన నర సింహ, చిర్రబోయిన గట్టయ్య, మాదరబోయిన వెంకన్న, కొమిడాల రాంరెడ్డి, మణెమ్మ, కట్ట యాదయ్య, అవిశెట్టి కిరణ్, మందే ఇస్తారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సుదర్శన క్రియతో ప్రశాంతత, ఏకాగ్రత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

సుదర్శన క్రియతో ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తుందని యోగా గురువులు నితీష్, కిషోర్ అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో లాంగ్ సుదర్శన క్రియ, యోగా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని హాజరైన వారితో ఆసనాలు సాధన చేయించారు. సూర్య నమస్కారాలు, పద్మాసనాలు, ప్రాణాయామం, వామప్, సుదర్శన క్రియలను నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదర్శన క్రియ ద్వారా ఎంతో మంది తమ ఆరోగ్యాన్ని ఆనందకరమైన జీవితాన్ని పొందగలిగారని తెలిపారు. ప్రతి నిత్యం సంతోషంగా ఉండాలంటే సుదర్శన క్రియను తప్పనిసరి చేయాలన్నారు. నిత్యజీవితంలో సాధన, సేవా, సత్సంగ్ కార్యక్రమాలను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొట్టపల్లి నర్సింహగౌడ్, నీలకంఠం నరేష్, నాగాచారి, చంద్రయ్య, ఆనగంటి లింగస్వామి, మోర ధనుంజయ్, ఆవుల జానయ్య, గుండెబోయిన నర్సింహ, మర్రి హరీష్‌రెడ్డి, వెంకటేష్, పామనగుండ్ల వెంకన్న, పాకాల సత్యనారాయణ, రాచమళ్ల శ్రీనివాస్, సిలివేరు వెంకటేష్, పల్లపు వెంకటేష్, పల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :

గుర్రంపోడ్ మండలం తేనెపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామ పంచాయితీలకు అధిక నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తేనెపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ లేదు కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా ఎంపిపి నోముల భగత్ దృష్టికి తీసుకెళ్లి తేనెపల్లి గ్రామానికి కమ్యూనిటీ హాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, ఎంపిటిసి గట్టుపల్లి శేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, మేకల వెంకట్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను, బిఆర్‌ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, పాల్వాయి మాజీ సర్పంచ్ రంగరాజు వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి అధ్యక్షులు నల్ల వెంకటయ్య, తెనెపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పూల సహదేవ్, ప్రధాన కార్యదర్శి శిర్ర శ్రీను, పగిళ్ల రమేష్, ఉపాధ్యక్షులు మంటిపల్లి వెంకటయ్య, భీమనపల్లి లింగయ్య, తరి యాదయ్య, వార్డు మెంబర్స్ తరి అంతయ్య, బొమ్ము యాలాద్రి, పందుల యాదగిరి, పందుల వెంకటయ్య, తరి రాంబాబు, తరి శంకర్, కలకొండ పర్వతాలు, బొమ్ము శివ, బొమ్ము వెంకటయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బొడ్డు సాయి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు గుత్తా అమిత్‌రెడ్డి శనివారం రాత్రి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, దోటి భిక్షం, రాచమల్ల వెంకటేష్, బొడ్డు శ్రీను, సాగర్ల లింగస్వామి, రాము, బోయ స్వామి, మాదగోని నరేష్, రాచమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## డివిఎం బిఈడి కళాశాల 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:



డివిఎం బిఈడి కళాశాల 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాల క్రితం జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాటి విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శాంతి కుమార్, ప్రిన్సిపాల్ ఏలియా, అధ్యాపకులు విజయలక్ష్మి, భానుజీరావు, కమిటీ సభ్యులు దినేష్, రాజేష్, ఇ.డికోజు, శ్రీనివాసచారి, విద్యాసాగర్, శేఖర్, రాధిక, మాధవి, ఉషశ్రీ, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

## మందోళ్లగూడెంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

చౌటుప్పల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మందోళ్లగూడెంలోని సింగరాయిచెర్వులో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర ఎడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నిరంజన్, సర్పంచు బూర్గు చంద్రకళ కృష్ణారెడ్డి, ఎంపిటిసి వెంకటేశం, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, యోగానందం, ప్రకాష్‌రెడ్డి, బక్క శంకరయ్య, బోరెం నర్సింరెడ్డి, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గరిడేపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండల పరిధిలోని పొనుగోడు గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని కుతుబిషాపురం గ్రామానికి చెం దిన కారింగుల శ్రీను మోటర్‌సైకిల్‌పై గరిడేపల్లి వైపుకు వస్తుండగా పొనుగోడు శివారులో ఎదురుగా వస్తున్న డిసిఎమ్ ఢీకొనడంతో శ్రీనుకు తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు శ్రీనుకు భార్య నాగమ్మ ఇద్దరు పిల్లలున్నారు. నాగమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండలరెడ్డి తెలిపారు.

## గురుకుల విద్యార్థులకు నీటి సౌకర్యం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు, బారీ తల్లిదండ్రులకు ఎంపిపి దూదిపాల రేఖ వారికి మంచినీటి సౌకర్యంతో పాటు ఇబ్బంది కాకుండా నీడకొరకు టెంట్లు ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి పరీక్షకు వచ్చినటువంటి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మంచినీరు, టెంటు సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, సిఎపల్లి ఉపసర్పంచ్ మూడావత్ మంగ్యానాయక్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ఖదీర్, రమావత్ సేవానాయక్, చేపూరి కార్తీక్, కుందల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ చిత్రపటానికి ఘన నివాళులు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల పరిధిలోని మల్లేపల్లి మండల రైస్ మిల్లరల్ల అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు తల్లి సముద్రాల లక్ష్మమ్మ దశదినకర్మ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, పిఎసిఎస్ ఛైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి, వారితోపాటు మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

# ప్రభుత్వ మద్దతు ధర పొందాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఆయన ఆదివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా సిఎం కేసిఆర్ రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందించడంతో పాటు ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచారన్నారు. దీంతో రైతులు వ్యవసాయ సాగు చేసి ఆర్థిక ప్రగతి సాదించాలన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి తక్కువ ధరలకు విక్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, అల్లాపురం సర్పంచు



పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, మందోళ్లగూడెం సర్పంచు బూర్గు చంద్రకళ కృష్ణారెడ్డి, ఎఓ ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో డైరెక్టర్లు గుండెబోయిన రమణమ్మ, పబ్బతి వెంకటేశం, శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, పానుగోతు సూర, బాల రాజు, పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో తదితరులున్నారు.

## నేటి నుంచి హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

బీబీనగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు సర్పంచు మురిగాడి బాలమల్లేశంగౌడ్, వ్యవస్థాపక ఛైర్మన్ మందుగుల సుశీల నారాయణగుప్తా, ఆలయ పర్యవేక్షకులు మందుగుల శ్రీలత చంద్రశేఖర్‌గుప్తాలు తెలిపారు. ఈ నెల 24న సోమవారం నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. 24న స్వస్తి వాచనం, అంకురార్పణ, రాత్రికి ఎదుర్కోలు నిర్వహిస్తారు. 25న సాయంత్రం శ్రీ స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అనతంరం అన్నదానం కార్యక్రమాన్ని మొరిగాడి శ్రీనివాస్, దూడల మధు, మైలారం మహేష్, ముళ్ల రాజు, పుట్ట రమేష్, మొరిగాడి బాల నర్సింహా, మొఇరగాడి కుమారస్వామి, భాస్కర్, రవీందర్‌ల చేతుల మీదుగా నిర్వహించడం జరుగుతుంది. 26న రాత్రి ధూంధాం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెల్లవారు జామున స్వామి వారి విమాన రథోత్సవం గ్రామ పురవీధుల గుండా నిర్వహిస్తారు. 27న చక్రవర్తి సేవ నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



## సీనియర్ నాయుకులు అందె కోటయ్య మృతి



గరిడేపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజి సర్పంచు అందె కోటయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. అందె కోటయ్య ప్రస్తుతం బిజెపి మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రాజకీయ చైతన్యవంతమైన గ్రామంలో రాజకీయంగా నిలబడి అందరి మన్ననలు పొంది వివిధ పార్టీల నాయుకునిగా ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్నారు. కాంగ్రెస్‌పార్టీలో చాలా కాలం పనిచేసిన అందె కోటయ్య అందరి సహకారంతో అనేక పదవులు అలంకరించారు. అనంతరం బిఆర్ఎస్ లోచేరి కొంతకాలం పనిచేశారని, ప్రస్తుతం బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా కొనసాతున్నారు. ఆయన మృతి





పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. అందె కోటయ్య మృతి పట్ల నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రడి , హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానం పూడి సైదిరెడ్డి, బిజెపి రా ష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, సూర్యాపేట మాజి మున్సిపల్ ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కోటయ్య కుటుంబానికి సంతాపం తెలిపారు.

## శాస్త్రోక్తంగా సుదర్శన హోమము

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 23 ప్రభాతవార్త




ప్రతి నెల రోహిణి నక్షత్రం సందర్భంగా మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో నిర్వహించే సుదర్శన హోమము కార్యక్రమాన్ని ఆదివారం ఆలయ ప్రాంగణం లో శాస్త్రోక్తంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ భక్తులు భక్తిప్రపత్తులతో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి -రాజేశ్వరి తంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ అంబటి నాగిరెడ్డి, పాల్గొన్న దంపతులు రామచందర రావు-శశికళ, సీతారామ రావు -సంధ్యారాణి, రామకృష్ణారెడ్డి - మానస, చంద్రశేఖర్ -సూర్యకళ, నాగేందర్-రేణుక, బిజయ రామారావు, విజయభాస్కర్‌రెడ్డి - నిర్మలా దేవి, రవి-అక్షయ, రాజు - శ్రీవాణి, రామచంద్రం -పద్మ , ఆలయ సిబ్బంది మరియు చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి గేదే మృతి


తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన కడారి శ్రీశైలం గేదే విద్యుత్ షాకుతో ఆదివారం మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కురిసిన ఈదురు గాలుల వల్ల గేదే మేత కోసం వెళ్తుండగా గేదేపై పిడుగు పడడంతో మృతి చెందిందని తెలిపాడు. గేదే సుమారు దాని విలువ రూ.70,000 ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం ఎక్స్‌రోడ్డు వద్ద మహిళ దొంతూరి నాగమ్మ రోడ్డు దాటు తుండగా ఆర్టిసి బస్సు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్ తెలిపారు.

# ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం

*దేవరకొండ,23ఏప్రిల్, ప్రభాతవార్త:*

బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ రాజకీయాలు చేసూనత నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని ,నోరు అదుపులో పెట్టుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవరకొండ పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపిలో చేరి ప్రజలకు రెచ్చగొడుతున్నారని , ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్న ఈటల గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని రాలేదా అని ధ్వజమెత్తారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈటల తన మాటలను వెనక్కి తీసుకోవాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిఎడల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమేర్ ఖాసిం, ప్రధాన కార్యదర్శులు సుజిత్ యాదవ్,ఇంతియాజ్, వంగూరి వెంకటేశ్వర్లు, నేనావత్ పాండు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్ర నగేష్, సాయిరాథోడ్, సుభాష్, చక్రి, చింటూ, శ్రీను, కృష్ణ, కోటేష్, సాగర్, చైతన్య నాయక్, స్వామి , తదితరులు పాల్గొన్నారు.



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## .... టిపిసిసి సభ్యులు బిల్యానాయక్

*దేవరకొండ,23ఏప్రిల్, ప్రభాతవార్త:*



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని టిపిసిసి సభ్యులు ,దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని శేరిపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేక మహోత్సవానికి ఆయన మఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేక మహోత్సవాన్ని గ్రామస్తులంతా కన్నుల పండుగగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకుని సన్మార్గంలో పయనించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలతో గ్రామంలో ఐకమత్యం ఏర్పడుతుందని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశధిస్సులు ప్రజలందరిపై ఉండాలని , అందరూ సుఖ: సంతోషాలతో , ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మల్లయ్య, పెద్ద వెంకటయ్య, శేఖర్ ,మాడెం సన్నీ, హరినాయక్, ఆంజనేయులు, జైపాల్ నాయక్, సీతానాయక్ ,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్లీనరీ విజయవంతం చేయాలి

## ..... ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,23ఏప్రిల్, ప్రభాతవార్త:*



ఈ నెల 25న దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్లీనరీని విజయ వంతం చేయాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ 25న నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన గులాబి జెండా ఎగురవేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ 2001 ఎప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్లీనరీ సమావేశానికి ప్రతి గ్రామంనుండి 25నుంచి 30మంది పార్టీ ముఖ్య నాయకులు హాజరు కావాలని అన్నారు. సమావేశంలో రాష్ట్రాభివృద్ధి , ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్య క్రమాలపై విస్తృ తంగా చర్చిం చడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి వంగా ల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసి మారు పాకుల సురేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు రమావత్ దాస్రూ , రాజినేని వెంకటేశ్వర్‌రావు, లోకసాని తిరు పతయ్య, ముత్యాల సర్వయ్య, దొంతం చంద్ర శేఖర్, వెలుగూరి వల్లపురెడ్డి, పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు,పిఏసిఎస్ చైర్మన్‌లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, తుం నాగార్జున్‌రెడ్డి, మాదవరం శ్రీనివాస్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, నేనావత్ శ్రీనునాయక్, మేకల శ్రీనివాస్‌యాదవ్ ,మాదవరం జనార్థన్‌రావు, నేనావత్ రాంబాబు, గాజుల ఆంజనేయులు, మునగాల అంజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 25న నకిరేకల్‌లో బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

*కట్టంగూర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 25న నకిరేకల్ పట్టణంలో గౌరవ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు,అన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

# డిఆర్‌డిఓ కాళిందిని సందర్శన

*కట్టంగూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని ఆదివారం మండలంలోని అయిటిపాములలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. శనివారం కురిసిన భారీవర్షానికి మండలవ్యాప్తంగా పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిన విషయం విదితమే. దీంతో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఆర్‌డిఓ కాళిందిని రైతులతో, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే ట్రాన్స్‌పోర్టు అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఆమెవెంట ఎపిఎం చౌగోని వినోద, ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు ఉన్నారు.

# లాల్‌రెడ్డి మృతి బాధాకరం : ఎమ్మెల్యే

*డిండి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామనికి చెందిన బొజ్జ లాల్‌రెడ్డి గారి మృతి బాధాకరం అని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమాంర్ పేర్కొన్నారు. ఆదివారం బ్రాహ్మణ పల్లి గ్రామంలో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్రావు, తవక్లాపూర్ పిఎసిఎస్ చైర్మన్ తూం నాగార్జునరెడ్డి,డిండి పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, బిఆర్ఎస్‌పార్టీ మండల సీనియర్ నాయకులు దొంతినేని భగవంతరావు, బిఆర్ఎస్ పార్టీ డిండి మండల యూత్ అధ్యక్షులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి,గ్రామ సర్పంచి బొజ్జ అలివేలమ్మపర్వత్‌రెడ్డి, ఉప సర్పంచి మూడవత్ సరిత బిచ్చనాయక్, ఎర్రగుంటపల్లి సర్పంచి పేట రాధా వెంకటయ్యా, వావిల్‌కోల్ ఉప సర్పంచి పేర్వాల చంద్రారెడ్డి, వార్డ్‌మెంబర్లు కుందారపు విజయ్‌యాదవ్, మూడవత్ దాస్రునాయక్, బాతక నారాయణ యాదవ్, ఈడమోని నాగరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ ఎస్పీని పరామర్శించిన మంత్రి

*చండూరు,23ఏప్రిల్, ప్రభాతవార్త:*



చండూరు మండలం కొండాపురం గ్రామంలో మహబూబ్‌నగర్ ఎస్పీ కొత్తపల్లి నర్సింహ తండ్రి ఇటీవల అనార్యోగంతో మరణించారు. ఆదివారం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎస్పీని పరమామర్శించారు. మంత్రి వెంట తుంగతుర్తి ,మును గోడు, నల్లగొండ, శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్, కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి ,కంచర్ల భూపాల్‌రెడ్డి, నకిరేకంటి లింగంగౌడ్, తదితరులు ఉన్నారు.

# మడేల్ స్మారకార్థం చలివేంద్రం ఏర్పాటు

*కట్టంగూర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



దివంగత సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు చెరుకు మడేల్,చెరుకు పుల్లయ్యల జ్ఞాపకార్థం మడేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా చెరుకు మడేల్ తనయులు చెరుకు సైదులు, చెరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని హైస్కూల్ స్టంటర్స్ యూత్ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసినట్లు వివరించారు.తమ తండ్రి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలను ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు.ఈకార్యక్రమంలో చెరుకు రక్షిత, చెరుకు రవి,రమేష్,యూత్ సభ్యులు సురేష్, సతీష్,మధు,కిరణ్,వెంకి, ఉదయ్,నరేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

*చిట్యాలరూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 25న నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖ మహేష్, బీఆర్ఎస్ నాయకులు చెరుకు మధుసూదన్‌గౌడ్ ఆదివారం వేర్వేరు ప్రకట నల్లో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు,అన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# కొండమడుగులో క్రీడా పోటీలు

*బీబీనగర్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త*



కొండమడుగు అమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆదివారం పంజాల ఆంజనేయులుగౌడ్ ఆద్వర్యంలో టోర్నమెంట్స్ నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కింద రూ.10 వేలు, రెండో బహుమతి కింద రూ.5 వేలను జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచు లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి అరిగె పోచయ్య, చంద్రగాని కొండల్, మహ్మద్ అన్వర్, మందాడి కమలాకర్‌రెడ్డి తదితరులున్నారు.

# నకిరేకల్ మున్సిపాలిటీలో చేస్తున్న మెయిన్ రోడ్డు విస్తరణ అభివృద్ధి కేవలం అప్పుచేసి పప్పుకూడు తిన్నట్టుంది

### కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్

*నకిరేకల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*

నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో మెయిన్ రోడ్డు విస్తరణ పనులు ప్రభుత్వం ఇచ్చే మున్సిపల్ నిధుల నుండి కాకుండా ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో నకిరేకల్‌కు ఏమీ అభివృద్ధి చేశావని ఓట్లు అడిగినా ప్రజలు తిరగ బడుతారని ఆందోళనతో చెప్పుకోవటానికి ఏమి లేక తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్ మెంట్ నుంచి లోను రూ. 26కోట్లు అప్పుతీసుకొని వచ్చి రోడ్లు విస్తరణ చేస్తున్నారు. ఈ అప్పు వడ్డీతో సహా మున్సిపాలిటీ ప్రజలపై పడే ప్రమాదంలో పడేశారు.. అభివృద్ధి కోసం, ప్రజా అవసరాల నిమిత్తం నకిరేకలన మున్సి పాలిటీ వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా



రోడ్డు 50 ఫీట్ల వెడల్పుకు కటింగ్ చేస్తున్నారు. అయిన కూడా డ్రైనేజీకి అవకాశం కనబడటం లేదని స్లాబ్‌లు కూల్చమని మానసిక వేదనకు గురి చేయడం సమంజసం కాదు. లక్షల జనాబా ఉన్న కోదాడ, సూర్యాపేటలో కూడా ఇల్లా చేస్తలేరు. మనకు బైపాస్ ఉన్నది లోకల్‌లో స్లాబ్‌ల వల్ల పైన ఎలాంటి ఇబ్బందులు లేకున్నా అభివృద్ధి పేరుతో రాచిరంపాన పెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు ప్రభుత్వ నిధులతో తిప్పర్తి రోడ్డు, తాటికల్ రోడ్డు, మూసి రోడ్డు, కడపర్తి రోడ్డు అవసరం మేరకు తీసుకొని ప్రజలపై భారం పడకుండా అభివృద్ధి చేయండి. కాని అప్పు తెచ్చి ప్రజలపై పన్నుల భారం వేసి మా ఇష్టం కటింగ్ చేసుకుంటాం అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రజలు ఒప్పుకోరన్నారు. వీరితో పాటు మాజి సింగ్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దూలం సోమయ్య, రంగు వీరయ్య, చెనగోని రాజశేఖర్‌గౌడ్, ప్రభుకుమార్, చెరుపల్లి సైదులు, పశుపతి దైద సురేష్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్, పందిరి సతీష్, వెంకటేశ్, మధు, శ్రవణ్, జానీ, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*




ఈనెల 25న నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీని విజయవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నకిరేకల్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ 2001 ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 25న నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్లీనరీ సమావేశానికి ప్రతి గ్రామం నుండి 30 నుంచి 50 మంది హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఆధ్వర్యంలో సాధించిన రాష్ట్రాభి వృద్ధి, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పార్టీ తరపున చేపట్టిన కార్యక్రమాలన్నింటిని విస్తృతంగా చర్చించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రెగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ సంక్షేమ భవన్ బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారిణి పుష్పలత మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయులను స్మరించు కుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. మహనీయులను స్మరించుకోవడం ద్వారా ప్రేరణ లభించి సమాజం సంస్కరించ బడుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహనాయుల జయంతి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కుల, మత లింగ, వర్గ, వర్ణ బేదాలకు వ్యతిరేకంగా బసవేశ్వరం చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అందుకే ఆయనను విశ్వ గురువుగా, గొప్ప దార్శనికుడిగా, సంస్కారవాదిగా ప్రపంచం కీర్తిస్తుందని గుర్తు చేశారు. మహనీయుల



ఆలోచన విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, సమాజం నుండి చెడు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్, బలిజసంగం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగాకు నాగరాజు, సంఘం సభ్యులు ఇమ్మడి పరమేష్, శేఖర్, ఈశ్వరయ్య, కర్ణ, వరప్రసాద్, ఆనంద్, వినయ్, కొండూరు సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు వచ్చిన మనిషి కాపాడిన ఆటో డ్రైవర్

*గుర్రంపోడ్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*



పాశంవారిగూడెంలో మల్లేపల్లి వెళ్ళే ఆటోలో మక్కపల్లి గ్రామానికి చెందిన కాలం నారాయణరెడ్డి ఆటోలో వస్తుండగా గుండోపోటు రావడం జరిగింది. అది గమనించిన ఆటో డ్రైవర్ ఆటోలో ఉన్న మనసులు ఆటో నుంచి కింద పండబెట్టి గుండెపై ఒత్తిడి చేయడం వలన 15 నిమిషాల తర్వాత కళ్ళు తెరవడం జరిగింది. ఆసమయం లోపు అక్కడికి వచ్చిన 108 అంబులెన్స్ దేవరకొండకు తీసుకపోయారు. అక్కడ డాక్టర్లు పరీక్షించిన తర్వాత ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలియజేశారు. సమయంలో అక్కడున్న కుటుంబ సభ్యులు ఆటో డ్రైవర్‌కి మరియు మిగతా వారికి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం

*నకిరేకల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మీద మరియు కాంగ్రెస్ పార్టీ మీద బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన నిరాధారమైన ఆరోపణలు ఖండిస్తూ రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ పిలుపు మేరకు నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలెందర్ రెడ్డి సూచన మేరకు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నకిరేకంటి శ్రీను ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుండా జలేందర్‌రెడ్డి మరియు బొంబాయి శ్రీను మాట్లాడుతూ తక్షణమే రాజేందర్ క్షమాపణ చెప్పాలని లేదంటే యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, మరియు మాజీ వార్డు మెంబర్ గునగంటి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొంబాయి శ్రీను, మేడబోయిన నాగరాజు, గంగరపు గణేష్, రవి, రాజు, మహేష్, భాస్కర్, అనిల్, రవి, శివ, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి

*నకిరేకల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :*

జిల్లాలోని కుమ్మరులు ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని యువత రాజకీయాలలోకి వచ్చి కుమ్మరులు రాజ కీయంగా ఎదగాలని నిమ్మనగోటి కృష్ణయ్య సమావేశంలో కోరారు. ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో స్థానిక పిఆర్‌టియు భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృత్తిదారులకు చేపడుతున్న శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన వృత్తిదారులకు 80శాతం సబ్సిడీతో పరికరములు అందించాలని, జిల్లాకేంద్రంలో ట్రేడ్ సెంటర్ కొరకు 386 గజాల స్థలాన్ని కేటాయించిన శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మనగోటి కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండలు వెంకటేశం, రాష్ట్ర




ప్రచార కార్యదర్శి ఎలిజాల వెంకన్న, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్, కోశాధికారి చిట్టిమళ్ల దశరథ, ఉపాధ్యక్షులు కంభంపాటి సతీష్, బత్తుల కృష్ణయ్య, వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షులు ఆమంచి శరత్, ఆమంచి వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజయ్య, రవి, సహాయ కార్యదర్శి, బొడ్డుపల్లి అంజయ్య, నిమ్మనగోటి లింగయ్య, ఘనపురం శంకర్, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు

*చిట్యాలరూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త*

సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన భారతీయ దార్శనికుడు, మహాత్మా బసవేశ్వరుని 890వ జయంతిని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ 12వ శతాబ్దపు గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా బసవేశ్వరుడు కుల, మత, వర్ణ బేధం లేకుండా అంతా ఒక్కటేననే భావనతో నాటి కాలంలోనే పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలనకు బసవేశ్వరుడు బీజం వేశారని గుర్తు చేసుకున్నారు. బసవేశ్వరుని ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచి దేశబోయిన మల్లమ్మపాపయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి నరసింహగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, బీజేపీ నాయకులు వెల్ది రాఘవరెడ్డి, పత్తి శివప్రసాద్, సిపిఎం పార్టీ కార్యదర్శి పంది నరేష్, వార్డుసభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, బీఆర్ఎస్ నాయకులు అంశల సత్యనారాయణ, గోలి గణేష్, అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, ఉమ్మెత్తల శివ, వీరశైవ లింగాయత్ సభ్యులు ఉమ్మెత్తల కమలయ్య, పత్తి అంజప్ప, సుంకరి భద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం

మోత్కూరు, ప్రభాతవార్త : ఇటీవల ఈటెల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏనుముల రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖలపై ఖండిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్నగౌడ్ మాట్లాడుతూ .. ఈటల రాజేందర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, అక్రమ ఆస్తుల కేసులో జైలుకు వెళ్ళకుండా ఉండడానికి కేఆర్‌కు కోవర్ట్‌గా వ్యవహరిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుల సరేష్, జికకల కనకయ్య, గుండు శ్రీను, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బందారు ప్రశాంత్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అవిశెట్టి కిరణ్, కాశమేని మహేందర్, ఎం.డీ.జానీ, కందుకూరి మురళి, బొమ్మగాని ఉప్పలయ్య, బోనగిరి సతీష్, నోముల రమేష్‌నేత, అన్నెపు వెంకన్న, మల్లెబోయిన నరసింహా, అన్నెపు నరసింహా, పాలోజు శేఖరాచారి, అన్నందాసు మహేందర్, హరీష్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు రైతులు అతలాకుతలం

మోటకొండూరు ప్రభాతవార్త: మండలంలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వడగండ్ల వానకు ఈదురు గాలులకు వరి చేలలో వడ్లు రాలిపోయి, కల్లాలలో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దైపోయాయి. కుప్పలు పోసిన వడ్ల రాసులపై కప్పిన పరదాలు గాలి దుమారానికి లేచిపోయి వడ్లు పూర్తిగా తడిసిపోయాయి. వడగండ్లవానకు మామిడి తోటలలో మామిడి కాయలు పూర్తిగా రాలిపోయి రైతులు నష్టపోయారు. గత నెలలో కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు ఎలాంటి పరిహారం ప్రభుత్వ పరంగా అందక ముందే మళ్లీ వడగండ్ల వాన పడడం మరికొంత మంది రైతులను నష్టపర్చడంతో రైతులు ఆర్తనాదాలు వర్ణనాతీతం, మండల కేంద్రంతో పాటు మాటూర్, అమ్మనబోలు, తేర్యాల, చామాపూర్, చందెపల్లి, వర్గూర్, ఆరేగూడెం, చాడ, నాంచారిపేట తదితర గ్రామాలలో వడగండ్ల వాన పడి రైతులు భారీగా నష్టపోయారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రార ంభించాలని, వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుసు స్తున్నప్పటికీ సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే ఇంత నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన చేస్తున్నారు. ధాన్యం రాశుల వద్ద పగలు రాత్రి పడి కాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

తుంగతుర్తి 23 ప్రభాతవార్త: ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. ఆకాల వర్షంతో పాటు ఈదురు గాలులు విపరీతంగా వీచటం మూలంగా కోతకు వచ్చిన వరి పంటలు, మామిడి, నిమ్మ పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామాల్లో భారీ వర్షం మూలంగా ఐకెపి కేంద్రాల్లో పోసిన ధాన్యం కొట్టుకపోయిందన్నారు. ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. అధికారులు, నిర్వాహకులు ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి, దిగుమతి చేసే దగ్గర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దాని మూలంగా ఆకాల వర్షాలు వచ్చినప్పుడు ఐకెపి కేంద్రాలకు రైతులు



తీసుకవచ్చిన వరి ధాన్యం ప్రకృతి వైపరీత్యాలకు గురి కావాల్సి వస్తుందన్నారు వ్యవసాయ అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపరిహారం అంచనా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, నాయకులు లింగయ్య, రఫీక్, నాగరాజు, నరేష్, నవీన్, సాయికృష్ణ పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నాగారం 23 ప్రభాతవార్త: ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. ఆదివారం నాగారం మండల పరిధిలోని సెర్ప్ సెంటర్లలో ఉన్న వరి పంటల, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం రంగు మారిన తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కొనుగోలు కేంద్రాలలో కాంటాలు జాప్యం వల్ల రైతులు నష్టపోయారన్నారు. రైతు ప్రభుత్వం కాదు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతును ముంచే ప్రభుత్వం అని అన్నారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని వారికి నష్టపరిహారాన్ని కూడా చెల్లించాలని కాంగ్రెస్



పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కొండరాజు, పస్తాల గ్రామశాఖ అధ్యక్షుడు కుమార్ యాదవ్, మండలశాఖ వైస్ ప్రెసిడెంట్ కందే అంజయ్య బుక్క శ్రీను, దేవరపు రమేష్‌చందు, గాజుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి చెంతన మినీ గెట్ టు గెదర్ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ 1995-96 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకొని సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన ఆవరణలో మినీ గెట్ టు గెదర్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొదటగా శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అష్టోత్తర పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సామూహికంగా భోజనాలు చేశారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. శ్రీ స్వామివారి ఆశీస్సులతో తమ బ్యాచ్‌లోని కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. తమ బ్యాచ్ మరోసారి సమావేశంకా వడం సంతోషంగా ఉందని, ఇ తరబ్యాచ్‌లకుఆదర్శంగా నిలవడం ఆనందాన్ని కలిగిస్తుందని పాల్గొన్న వారన్నారు. సంవత్సర కాలం పాటు నిర్వహించిన కార్యక్రమాలు జరిగిన అంశాలపై చర్చించారు. బూరుగు స్వప్న, భాగ్యలక్ష్మి, శైలజ, సుగుణ, రేఖా రాణి, స్వాతి, రేగు సిద్దులు, సీత భాస్కర్, నిమిల ఉపేందర్, ఊట్కూరు కిరణ్, ఊట్కూరు సతీష్, నమిల వెంకటేష్, సంధిల నవీన్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## సిరిపురం దశరథకు దళితరత్న అవార్డు ప్రధానం చేసిన జిల్లా మంత్రి

గుండాల, ప్రభాతవార్త : సామాజిక సేవా కార్యక్రమంలో విశిష్ట సేవలందిస్తున్న గుండాల మండలం పాతిళ్ళ గ్రామానికి చెందిన సిరిపురం దశరథకు జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, చేతుల మీదుగా దళితరత్న అవార్డును ప్రధానం చేశారు. గత రెండు దశాబ్దాలుగా దళితుల అభ్యున్నతి కోసం కంటి మీద కులుకులేకుండా విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాని దళిత రత్న అవార్డును మంత్రి సిరిపురం దశరథకు అందజేసి అభినందించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సిరిపురం దశరథ నిరంతరం గ్రామీన ప్రాంతాలలోని దళితుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేయడం ప్రశంసనీయమని పలువురు నేతలు కొనియాడారు. ఇదే స్ఫూర్తితో దళితుల అభ్యున్నతి కోసం దశరథ ప్రత్యేక కృషి చేస్తూనే ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

## అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూం వచ్చే విధంగా కృషి

తుంగతుర్తి 23 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో మీడియా అకాడమి చైర్మెన్ అల్లం నారాయణ కృషితో రాన్ను రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని ఐజెయూ జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కృషి చేసిన జర్నలిస్ట సోదరులందరికి రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అవకాశమున్న చోట డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టులకు శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌తో మాట్లాడి ఇండ్ల స్థలాలు మంజూరయ్యే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టియూజెహెచ్-143 మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజెహెచ్-143 నాయకులు పాల్గొన్నారు.



## దురాక్రమణకు యత్నించిన భూమిని దున్నిన దళిత రైతులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని దళితులకు చెందిన సమిష్టి భూమిని కొందరు దొరలు దురాక్రమణ పట్టా కాలంలో భూదాన్ భూమిని తొలగించి అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నించిన కారణంగా జిల్లా కలెక్టర్, తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసి, దళితులు వారి భూమిని ఆదివారం సమిష్టిగా చదునుచేసి దున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లూరి జయరాజు, కొమ్ము స్వామి, ముక్క జోసఫ్, కట్ట బాల్ నరసింహా, కొత్త ముల్లయ్య, ముక్క రవిప్రకాష్, గోల్లూరి నరహరి, కొమ్ము మల్లయ్య, కొమ్ము ప్రకాష్, గోల్లూరి ప్రభాకర్, గోల్లూరి శ్రీశైలం, కొత్త సిద్దయ్య, ముక్క శీను, ముక్క బాల్నర్సింహ, ముక్క బిక్షపతి, కొండూరు స్వామి, గోల్లూరి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడి జయంతి వేడుకలు

శాలిగౌరారం 23 ప్రభాతవార్త: బసవేశ్వరుడి జయంతి వేడుకలు శాలిగౌరారంలో ఘనంగా జరిగాయి. శాలిగౌరారంలోని పావురాలగూడెం బస్‌స్టేజి వద్ద ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి పలువురు పూలమాలలు వేశారు. బసవేశ్వరుడి స్త్రీ విద్య, కులతత్వ నిర్మూలన, అంత్య కులస్తుల ఆత్మ వికాసం కోసం పనిచేశారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గండా దుర్గయ్య కోటమ్మ, గుండా నాగయ్య కరుణ, కోటేశ్వరయ్య, కొయ్యడ శివశంకర్, కొయ్యడ రవిందర్ పాల్గొన్నారు.



## బడుగుల ఆశాజ్యోతి బసవేశ్వరుడి ఆశయ సాధనకు కృషి చేయాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బసవేశ్వరుడు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం బసవేశ్వరుడు 889వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. సమాజంలో కులవర్ణ లింగ బేధాలు లేవని, అందరూ సమానమేనని 12 శతాబ్దాల క్రితమే బసవేశ్వరుడు చెప్పారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సంఘం సంస్కర్త సామాజిక తత్వవేత్తగా ప్రతి నిద్యం ప్రజల కోసమే శ్రమి.ంచారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, బయ్యని రాజు, లింగ బలిజ సంఘం తాలూకా అధ్యక్షుడు పట్టూరి అంజయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, బీసీ లింగ బలిజ సంఘాల నాయకులు ఆరాని శశిధర్, గనగాని నర్సింహా, పట్టూరి కోటి గుండా శివ, ఆకుల సోమయ్య, గనగాని కృష్ణ, కోటల శేఖర్, పట్టూరి వినోద్, వీరయ్య, శెట్టి సోమయ్య, జీ.శివకుమార్, జీ.భిక్షం, బీ.విజయ్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ విశ్వగురు మహాత్మ శ్రీ బసవేశ్వర్ మహరాజ్ జయంతి వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

శ్రీ విశ్వగురు మహాత్మా శ్రీ బసవేశ్వర్ మహజర్ 890 జయంతిని పురస్కరించుకొని ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో లింగాయత్‌ల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. ప్రపంచంలోని మొట్టమొదటిగా సమాజంలో కుల వ్యవస్థను, వర్ణభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది, లింగాయత ధర్మ స్థాపకుడని అన్నారు. మొట్టమొదటిగా పార్లమెంట్ వ్యవస్థను స్థాపించిన మహోన్నత వ్యక్తి అని, బసవేశ్వరుడిని సేవలను కొనియాడారు. ఆయన ఆశయ స్ఫూర్తితో ముందకు కొనసాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ కుమ్మిరిశెట్టి నరసింహులు, మండల లింగాయత్ సభ్యులు మహాదేవుని ప్రభులింగం, కడియాల అశోక్, మహాదేవుని బాలలింగం, కడియాల ప్రభులింగం, నాగులు, మహాదేవుని రాజు, రేణుక రాజేష్ దంపతులు, గంధం నాగరాజు, ఇమ్మడి నవీన్‌కుమార్, ఇమ్మడి సంతోష్‌కుమార్, ఇమ్మడి అనిల్, రాజశేఖర్, ప్రవీణ్, కడియాల ప్రవీణ్, ఇమ్మడి చంద్రకాంత్, ఇమ్మడి శివకాంత్, కడియాల దీపక్, కీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కల్తీ పాలు తయారు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఎస్టీవో పోలీసులు

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో కల్తీ పాలు తయారు చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్టీవో పోలీసులు సోదాలు నిర్వహించగా పాల వ్యాపారి కందాల బుచ్చిరెడ్డి పట్టుబడ్డారు. వెంటనే బుచ్చిరెడ్డిని అదుపులోకి తీసుకుని 110 లీటర్ల కల్తీ పాలను స్వాధీనం చేస్తున్నారు. కల్తీ పాల తయారీకి వాడే 100 ఎం.ఎల్ హైడ్రోజన్ పెరాక్సైడ్, 3 కేజీల దోల్బూర్ స్కీమ్ పాలపొడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న బుచ్చిరెడ్డిని స్థానిక ఎస్టీవో పోలీసులు స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

## అనుమానస్థితిలో వ్యక్తి మృతి

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్ పోచంపల్లి మండలంలోని రామలింగంపల్లి గ్రామానికి చెందిన గూడూరు రామ్‌రెడ్డి, రాధా దంపతుల కుమారుడు మణికాంత్‌రెడ్డి (21) ఇటీవల ఉన్నత చదువుల కోసమని ఫిలిపిన్స్ దేశంలో గల దావోదు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సెకండీయర్ చదవడానికి వెళ్ళగా శనివారం మృతిచెందాడు. మృతికి గల కారణాలను అక్కడి స్థానికులు శనివారం కురిసిన భారీ వర్షాల కారణంగా రాత్రి 11 గంటల సమయంలో హాస్టల్ మెట్ల నుండి జారి పడి తలకు తీవ్ర గాయమై చనిపోయి మురికి కాలువలో పడి ఉన్నాడని, కొందరు బైక్ యాక్సిడెంట్ వలన తలకు తీవ్ర గాయమై మురికి కాలువలో పడి పనిపోయాడని, మరి కొందరు వేరే ఇతర కారణాలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆదివారం ఈ విషయం మరణ వార్త తెలుసుకున్న కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. వీరి శోకాన్ని చూసి రామలింగంపల్లి గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు.

## పెద్దమ్మతల్లి బోనాల పండుగలో పాల్గొన్న బీర్ల ఐలయ్య


తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పెద్దమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజ్, గ్రామస్తులు కొన్ని దుర్గాసులు, సింగం శీను, గోనే గణేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగారం మహేందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గిద్ద కరుణాకర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొమ్మిశెట్టి నర్సింలు, బిఆర్ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్, మాజీ సర్పంచ్ ఎడ్ల నీరజ అమరేందర్ రెడ్డి, మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి: సామేల్

అడ్డగూడూరు ప్రభాతవార్త:



శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేలు వ్యవసాయ అధికారులను కోరారు. ఆయన ధర్మారం గ్రామంలో ఆదివారం ఐకేపీ సెంటర్‌లో తడిసిన ధాన్యం రాసులను, వరిపొలంలో వడ్లురాలిన కౌలురైతు కత్తుల గంగులు పొలంను పరిశీలించారు. అధికారులకు ఫోన్ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మనోధైర్యంతో ఉండాలని, ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి శక్తి కేంద్రం పరిధిలోని బూత్ నెంబర్ 73 మోతీరాం తండ గ్రామంలో స్వశక్తి కార్యక్రమంలో భాగంగా బూత్ పన్నా ప్రముఖ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, బీజేవైఎం ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ బానోతు నరేందర్ నాయక్, జిల్లా నాయకులు ఆకుల రమేష్, శత్రు నాయక్, ధనావత్ మైపాల్, మాదోతు రాజేష్ నాయక్, ధనావత్ రాజేందర్, బానోతు వెంకటేష్, బానోతు లక్ష్మణ్, ధరావత్ శ్రీకాంత్, ధరావత్ సాయి, మాలోతు సుదన్, ధరావత్ రాజేష్, ధరావత్ ప్రశాంత్, ధరావత్ ప్రవీణ్, బుజ్జి, వీరమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శలు, ఆర్థిక సహాయం అందజేత

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని చౌల్లరామారాం గ్రామానికి చెందిన యువ నాయకులు పాక శ్రీకాంత్ తల్లి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం చిర్రగూడూర్ గ్రామానికి చెందిన కుంభం సోమసాయిలు ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసిన బాలెంల సైదులు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన పెగడపల్లి వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న బాలెంల సైదులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, అనంతరం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు డాక్టర్ వామనచారి, పెగడపల్లి విశ్వనాధం, రాజాపేట శోభన్‌బాబు, తుప్పతి బీరప్ప, నాగులప్తి పాండు, కందుకూరి నరేష్, కందుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వలిగొండ, దాసిరెడ్డిగూడెం, ఎదుల్లగూడెం, పొర్ధటూరు గ్రామాలలో ప్రారంభించి రైతులతో మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యన్ని అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే అమ్ముకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి కవిత, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, రైతు ఉత్పత్తి దారుల కెంపెనీ అధ్యక్షులు ఎం.బాలశౌరి, ఉపాధ్యక్షులు బుగ్గ రాములు, జనరల్ సెక్రటరీ లక్ష్మణ్‌బాబు, జాయింట్ సెక్రటరీ బద్ధం భాగ్యమ్మ, సీఈఓ బి.అంజన్, డైరెక్టర్లు కే.ఆరోగ్యం, పూస బాలనర్సింహ, శ్యామల యాదమ్మ, కాట బాలరాజు, మాజి పీఏసీఎస్ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి, సర్పంచ్‌లు బోడపట్ల భారతమ్మ, జాన్‌రెడ్డి, గరిసె నర్సమ్మ, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల ప్లీనరి సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశం మంగళవారం 25న ఉదయం 10 గంటలకు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడుతున్నాయని, కావున అన్ని గ్రామాలలో గ్రామ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఎగురవేసి అందరూ కలిసి 10 గంటల వరకు ఫంక్షన్ హాల్‌కి చేరుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, అన్ని మండలాల రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మండలాల అనుబంధ కమిటీ బిఆర్ఎస్‌వీ నాయకులు, అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు, మున్సిపాలిటీల పరిధిలోని పార్టీ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, వార్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, అన్ని గ్రామాల పార్టీ ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, గ్రామ రైతు బంధు కమిటీ కో ఆర్డినేటర్లు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సమేతంగా తప్పనిసరిగా పార్టీ రంగు పింక్ వస్త్రధారణతో పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కోరారు.

## -ప్లీనరీ సమావేశ స్థలంను పరిశీలించిన సునీతామహేందర్‌రెడ్డి

25వ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహా గార్డెన్‌లో నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశ స్థలమును ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరిశీలించారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణానికి రావాలని ప్రభుత్వవిఫ్‌కు ఆహ్వానం


బొమ్మలరామారం, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో ఈ నెల 30వ తేదీన జరిగే శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. యాదగిరిగుట్టలోని తన నివాసంలో ఆదివారం యాదగిరిగుట్టలోని సునీతామహేందర్‌రెడ్డి నివాసంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కురిమిండ్ల దామోదర్‌గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పాములపర్తి రాంబ్రహ్మంచారి, పులిమామిడి శ్రీనివాస్‌చారి, పులిమామిడి విట్టల్‌చారి, బాల బ్రహ్మాచారి, లక్ష్మీనరసింహాచారి, పాములపర్తి నరేష్‌చారి, అన్నారం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ అధ్యక్షులుగా ఆకుల మహేందర్

గుండాల ప్రభాతవార్త:



మండల సేవాదళ్ అధ్యక్షులుగా గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామానికి చెందిన ఆకుల మహేందర్‌కు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, పీసీసీ సభ్యులు అండెం సంజీవరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సుబ్బురి శ్రీనివాస్ చేతుల మీదుగా సేవాదళ్ అధ్యక్షునిగా నియామకం పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ నాయకులు యాదగిరి, ఎంపటీసీ కొర్న నరేష్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు పొన్నగాని నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## మిత్రుని ఆపరేషన్‌కు స్నేహహస్తం

వేములపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



తమతోపాటు కలిసి చదువుకున్న మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలిసిన క్లాస్‌మేట్స్ స్నేహహస్తంది అందించి మిత్రుని ఆపరేషన్‌కు అవసరమైన రూ.50వేలు ఆర్థిక సహాయం అందించి అందరి మన్ననలు పొందారు. వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1994-95 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులలో ఒకడైన మండల కేంద్రంలోని హరిజన వాడకు చెందిన పుట్టల శాంతికుమార్ కాలిపిక్కలో ఉబ్బిన సిరలతో ఆరోగ్య పరిస్థితి విషమించి కనీసం నడవలేని స్థితిలో ఉండి కుటుంబాన్ని పోషించుకునేందుకు ఇబ్బందిపడుతున్న సమయంలో ఆపరేషన్ చేయించుకొనుటకు అవసరమైన ఆర్థిక స్థోమతలేక ఇబ్బందిపడుతున్న సమయంలో ఆపరేషన్‌కు అవసరమైన రూ.50వేల నగదుదు ఆర్థిక సహాయంను క్లాస్‌మేట్స్ చేశారు. ఈకార్యక్రమంలో చింతరెడ్డి భాస్కర్‌రెడ్డి, పి.నాగేందర్, బచ్చలకూరి విజయ్‌కుమార్, కోలా చంద్రయ్య, వెంకట్ రెడ్డి, మహ్మద్ జానీపాషా, భాగ్యవతి, ధనమ్మ, సువర్ణ, కరుణ, రజిత, మాధవి, పుల్లారెడ్డి, వి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

వేములపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆపదలో ఉన్న అభాగ్యులకు వరం అని మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంఎల్ఎ క్యాంప్ ఆఫీసులో అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన యాట విమలమ్మకు ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసి నుంచి మంజూరైన రూ.2లక్షల 50వేల పత్రాన్ని ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు చేతులమీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో రావులపెంట ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తలకొప్పుల వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షలు చంద్రయ్య, ముక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు ఇబ్బందులు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

న్నిమొన్న కురిసినటువంటి వర్షాలకి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్‌కి తరలించగా ట్రాన్స్‌ఫోర్ట్ వ్యవస్థ, గన్ని బ్యాగుల, వ్యవస్థ తార్పాను ఊసే లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్న నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించే ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం ముందుచూపులేని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి పాలకూరి ఎలేంద్రగౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చలమల సీతారాంరెడ్డి, మాడుగులపల్లి మండల బిజెపి అధ్యక్షులు బొమ్మకంటి నరసింహ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్‌రెడ్డి, దుబ్బాక మల్లేష్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూగజీవాలకు ప్రాణ సంకటం

### అన్నదాతలకు అపారనష్టం స్పందించని అధికారులు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కిందకి వేలాడుతున్న విద్యుత్ తీగలు మూగజీవాలకు ప్రాణసంకటంగా మారింది. వేలాడుతున్న విద్యుత్ తీగల కారణంగా విద్యుత్ షాక్‌గురై మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయాలని ఎన్నిసార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిన నిమ్మకునీరెత్తినట్లు దున్నపోతుమీద వర్షం పడ్డట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మాడ్గులపల్లి మండ కార్యనిర్వాహక కార్యదర్శి కట్టా దామోదర్‌రెడ్డి మండిపడ్డారు. కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత రెండునెలల క్రితం ఇందుగుల గ్రామానికి చెందిన మదుకుంట్ల వెంకట్‌రెడ్డికి చెందిన 6పాడిగేదెలు విద్యుత్ ప్రమాదంలో మృతిచెందగా బాధిత రైతుకు రూ.4.5లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న విద్యుత్ అధికారులు తక్షణమే లూస్ వైర్ సమస్యను పరిష్కరించి విద్యుత్ తీగలు క్రిందకి వేలాడకుండా 9మీటర్లకు 1 విద్యుత్ స్తంబం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి రెండు నెలల గడిచిన అతిగతి లేకుండా పోయిందన్నారు. తాజాగా వీచిన గాలివానలకు గ్రామంలోని విద్యుత్ ఫార్మర్ ఎల్‌సిఫీజు కాలి చెలరేగిన నిప్పురవ్వల కారణంగా గ్రామానికి చెందిన జెర్రిపోతుల సైదులు జెర్రిపోతుల సత్యం జెర్రిపోతుల కృష్ణయ్య, శోభన్‌రెడ్డికి చెందిన గడ్డిఅగ్నికి ఆహుతయి పోయింది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిద్రమబ్బును నిర్లక్ష్యాన్ని విడనాడి లూస్ ఫైర్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ప్లీనరిని విజయవంతం చేయాలి

*నాగారం 23 ప్రభాతవార్త*

ఈ నెల 25న తుంగతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సభను మరియు నియోజకవర్గ ప్లీనరిని విజయవంతం చేయాలని నాగారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్లీనరికి ముఖ్య అతిథులుగా అభివృద్ధి ప్రధాత డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. 25న మండల పరిధిలోని గులాబి జెండా పండుగను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. తుంగతుర్తిలో జరిగే ప్లీనరి సమావేశానికి ప్రతి గ్రామం నుండి ముఖ్య నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌలి, గుండగాని అంబయ్య, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు, కూరం



వెంకన్న, తరలా ఆంజనేయులు, వేముల రాంమూర్తి, సర్పంచ్ కుంభం కరుణాకర్, నాగారం బంగ్లా గ్రామశాఖ అధ్యక్షులు కన్నెబోయిన మల్లేష్, చిప్పలపల్లి రాములు, తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ మంచినీళ్ల మహేందర్, సుధాకర్‌రెడ్డి, మహేష్, మల్లేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 1977-78 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం

### -గురువులను సత్కరించి మరోసారి ఆశీర్వాదం పొందిన పూర్వ విద్యార్థులు
### -46 సంవత్సరాల తరువాత కలిసి అపూర్వంగా ఆనందంగా కొనసాగిన

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 46 సంవత్సరాల క్రితం ఎస్ఎస్సీ చదివిన 1977-78 పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హైదరాబాద్ రామంతపూర్ హోటల్ గ్రాండ్ స్వాగత్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 70 మందికిగాను 60 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న, మొదటగా గురువులను వేదికపైకి పూలు చల్లుతూ స్వాగతం పలికారు.



చదువుల తల్లి శ్రీ సరస్వతి చిత్రపటం వద్ద గురువులచే జ్యోతి ప్రజ్వలన చేయించారు. అనంతరం మరణించిన గురువులు, తోటి స్నేహితులకు సంతాపం తెలిపి మౌనం పాటించారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో వచ్చి ఒక్కొక్కరుగా పరిచయం చేసుకొని తాము చేస్తున్న వృత్తిని వివరిస్తూ కన్న తల్లిదండ్రులను, గురువులను, స్వగ్రామాన్ని, స్నేహితులను



గొప్పవారుగా చెబుతూ వారి ఉపన్యాసం కొనసాగించారు. అనంతరం హాజరైన గురువులకు పాదాభివందనాలు చేస్తూ పూలమాలలు, శాలువలు, జ్ఞాపికలతో సత్కరించారు. గురువుల ఉపన్యాసాలు శ్రద్ధగా విని చప్పట్లతో వారికి అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని సోషల్ మీడియాలో ఒక గ్రూప్ క్రియేట్ చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమ వంతు బాధ్యతగా సహకరిస్తామని విద్యార్థులు ప్రకటించారు. అనంతరం అందరూ కలిసి సామూహికంగా భోజనాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురువులు రాపోలు రామచంద్రారెడ్డి, బొందుగుల శేశారెడ్డి, రెబల్లి కృష్ణమూర్తి గుప్త, విరువంటి గోపాల కృష్ణయ్య, జె.అంజిరెడ్డి, సి.పుల్లయ్య, ఆర్.భద్రారెడ్డి, సి.భగవాన్‌రెడ్డి, ప్రస్తుత బాలుర, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్‌రెడ్డి, మల్లెమాల, పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పవర్ లూమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కటకం వెంకటేష్

*రాజాపేట ప్రభాతవార్త:*

హైదరాబాదులో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రముఖ స్వీకార కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా, రాజాపేట మండలం రఘునాధపురం గ్రామానికి చెందిన కటకం వెంకటేష్ పవర్ లూమ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై ప్రమాణస్వీకరాం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించనున్నట్లు తనకిచ్చిన పదవికి పూర్తిగా గౌరవాన్ని తీసుకురానున్నట్లు చెప్పారు. వెంకటేష్ ఎన్నిక పట్ల రఘునాధపురం గ్రామ, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి కులస్తులు, నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.



# విహెచ్‌పి భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహా మెడికల్ హాల్ వద్ద చల్లని మజ్జిగ వితరణ చేశారు. బిజ్జాల ఈశ్వర్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, శివాజీ యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. ఎవరైనా దాతలు ఉంటే మజ్జిగను రోజు ఇలానే వితరణ చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

*తిరుమలగిరి 23 ప్రభాతవార్త*



తిరుమలగిరిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మ బసవేశ్వర జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిల్పిక. దాము, రాజు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాయంలో : తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమణరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నిళాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి

*తిరుమలగిరి 23 ప్రభాతవార్త*



మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మహాత్మ బసవేశ్వర జయంతిని బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగ బలిజ సంఘం నాయకులు ప్రసాద్, కిరణ్, సోమయ్య, రాజు, రవి, రాజేందర్, నరోత్తంరెడ్డి, మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య, ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ ఇన్‌చార్జి కందుకూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ ఎంపిటిసి

*తిరుమలగిరి 23 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల ఎంపిటిసి పొన్నం సమత వెంకన్న హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, వెలిశాల సర్పంచ్ ఆకుల వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు దూపటి రవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పడాల శ్రీనివాస్ సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేటలో ఇటీవల మరణించిన ఎర్రగుంట భాను కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ తరుపున ఆదివారం రాజాపేట బీజేపీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, కొన్నె విజయ్, భూక్య శ్రీను నాయక్, కాకళ్ల సిద్ధులు, సంగెం మధు, సాధనబోయిన శంకర్, ఎక్కలదేవి శ్రీహరి, దిడ్డి సత్యనారాయణ, అమ్మాపురం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాల బీఆర్ఎస్ దిమ్మెలు

## ఆవిర్భావ జండా పండుగకు సిద్ధం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం ఈ నెల 25న నిర్వహించే టీఆర్ఎస్ 22వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించేందుకు గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తలు, నాయకులు దిమ్మెలు లేని గ్రామాల్లో దిమ్మెలను నూతనంగా నిర్మించి వాటితో పాటు పాత దిమ్మెలు ఉన్న గ్రామాల్లో ఆ దిమ్మెలకు గులాబీ రంగుల దిద్ది సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జెండా పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు యుగేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జెండా పండుగలో ప్రజా ప్రతినిధులు, ప్రతి కార్యకర్త, నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. దిమ్మెలు సిద్ధం చేయడంలో ఆయా గ్రామాల నాయకులు నల్లపు శ్రీనివాస్, రణపంగ నర్సయ్య, దాచేపల్లి సుధాకర్, దేశగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.




# 24వ రోజు కొనసాగుతున్న నిరాహార దీక్ష

ఆలేరు, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త): ఆలేరులో అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష 24వ రోజు సంఘీభావం తెలియజేస్తూ మద్దతుగా దీక్షలో కూర్చున్న ఆలేరు రజక సంఘం అధ్యక్షులు బీజేపీ జిల్లా ఓబీసీ కార్యదర్శి తునికి దశరథ, సీనియర్ నాయకులు వడ్డేమాన్ కిషన్ రజక సంఘం ప్రతినిధి గోవరాజు సత్యనారాయణ లతో పాటు సంఘీభావంగా కూర్చున్న బాలుడు చిన్నారి తునికి అభిరామ్ లకు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్యనారాయణ, బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు అజ్మీరా కిషన్ నాయక్, పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లెపాటి సత్యనారాయణ మాట్లాడుతూ అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేయాలని ఎప్పుడు ప్రజాసేవలో ఉండే కుల సంఘాలు సైతం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ బండిరాజుల శంకర్ సార్, అండర్‌పాస్ నిర్మాణ కన్వీనర్ బందెల సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు అండర్‌పాస్ కమిటీ సభ్యులు పులిపలుపుల మహేస్, కటకం రాజు, తోట మల్లయ్య, తోట వెంకటయ్య, పస్తం ఆంజనేయులు, మల్‌రెడ్డి నరసింహారెడ్డి, పత్తి రాములు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది: డీసీసీబీ చైర్మన్

ఆలేరు, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త): రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దు అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు మండల కేంద్రంలో పటేల్‌గూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, గ్రామ సర్పంచ్ పద్మాయాదిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ బీసు కృష్ణం రాజు, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, చింతకింది మురహరి, పత్తి వెంకటేష్, గవ్వల సంతోష్, కోటగిరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిన ప్రశాంతత

శాలిగౌరారం 23 ప్రభాతవార్త: క్రీడలతో మానసిన ప్రశాంతత చేకూరుతుందని తుంగుతుర్తి నియోజకవర్గ నాయకులు డాక్టర్ వడ్డెపల్లి రవి అన్నారు. ఆదివారం మండలంలోని అడ్లూరు గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేసి మాట్లాడారు. మొదటి బహుమతి రూ.10,116 డాక్టర్ వడ్డెపల్లి రవి, ద్వితీయ బహుమతి రూ.7,116 నేలపాటి కొండయ్య, తృతీయ బహుమతి రూ.4,116 అడ్లూరు గ్రామశాఖ, షీల్డ్ దాత రూ.2500 పెరుమాండ్ల నరేష్, వాలీబాల్ కిట్ దాత సునీల్ మాదిగ రూ.2500 దాత బోడ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపతి అంజయ్యగౌడ్, ఆకారం సర్పంచ్ కందాల సమరంరెడ్డి, ఎంపిటిసి నోముల జనార్దన్, కొమురయ్య, బోడ విజయ్, గరిగంటి శంకర్, నిమ్మల క్రిష్ణ, మిర్యాల భాస్కర్, ఎల్లంకి సైదులు, నిమ్మనగోటి నరేష్, జోలం మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా తీగల మోహన్‌రావు

నల్గొండ 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర లయన్స్ క్లబ్ మల్టిపుల్ కౌన్సిలర్ అధ్యక్షుడిగా నల్లగొండకు చెందిన లయన్స్ జిల్లా 320 ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాదులో జరిగిన 7వ లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోహన్‌రావును జిగిని భీమయ్య, గోలి అమరేందర్‌రెడ్డి, నేతి రఘుపతి, మురళీధర్‌రెడ్డి, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, శివ ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి పలువురు అభినందించారు.



## అకాల వర్ష బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

శాలిగౌరారం 23 ప్రభాతవార్త: అకాల వర్షాలకు నష్టపోయిన పండ్ల తోటల రైతులకు మరియు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జమ్ము రమేష్ కోరారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే ఈరోజు పండ్ల తోటలకు ఎకరాకు 30 వేలు వరి ధాన్యానికి 25 వేల రూపాయలు భీమా వర్తిస్తుందని బిజెపి పార్టీ లబ్ది పొందుతుందనే ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం రైతులను నష్టపరిచే విధంగా చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలి గతంలో ఉన్న ప్రభుత్వాలు పంట నష్టం చెల్లించేవారు. ఈ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఏలాంటి విత్తనాలు కాని రైతులకు కావాల్సిన పైపులైన్లు డ్రిప్ ఇరిగేషన్ స్ప్రిన్లర్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

అర్వపల్లి 23 ప్రభాతవార్త



మండలంలో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకొని నష్టపరిహారం అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్ కోరారు. ఆదివారంమండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామం వద్ద జనగాం-సూర్యాపేట రదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్షానికి నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం అందించాలని రోడ్డుపై నాయకులు, రైతులు బైఠాయించారు. రోడ్డు ఇరువైపులా 5 కిలోమీటర్ మేర ట్రాఫిక్‌జామ్ కావడంతో వెంటనే విషయం తెలుసుకున్న నాగారం ఎస్ఐ ముత్తయ్య సిబ్బందితో కలిసి సంఘటనర స్థలానికి చేరుకున్నారు. తహసీల్దార్ యాదగిరిరెడ్డి రైతులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా చూస్తామనడంతో రైతులు ధర్నాను విరమింపజేశారు. నాయకులతో కలిసి తహసీల్దార్ పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, నాయకులు చెరుకు యాకలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానసుందర్, నాయకులు అవిలయ్య, బహుజన పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మహిళ మృతి

అర్వపల్లి 23 ప్రభాతవార్త: పిడుగుపాటుతో మహిళ మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని నాణ్య తండా గ్రామపంచాయతీ ఆవాసం పూర్వ నాయక తండాలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి నాణ్య తండాకు చెందిన కేలోతు రంగమ్మ(45) ఇంటికి ఎదురుగా వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.



## కూలిన ఇళ్లను పరిశీలించిన ఎంపిపి

అర్వపల్లి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో శనివారం కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన వరి పంటలను కూలిన ఇండ్లను ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, తహసీల్దార్ యాదగిరిరెడ్డితో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేంద్ర లింగరాజు, ఏఈఓ సత్యం, ఆర్ఐ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి రవిందర్, గ్రామ రైతు కో ఆర్డినేటర్ ఎస్.కె.గౌసోద్దీన్, రైతులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## మామిడి తోటల పరిశీలన

*అర్వపల్లి 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కుంచమర్తి, తిమ్మాపురం గ్రామాలలో ఆకాల వర్షాలు వడగండ్ల వానతో నష్టపోయిన మామిడి తోటలను ఆదివారం ఉద్యాన శాఖ అధికారి స్రవంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో 278 ఎకరాలలో మామిడి తోటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు యాకయ్య, నాగరాజు, సోమయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ అప్కాబ్ చైర్మన్ జన్మదిన వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 23:*



ఉమ్మడి రాష్ట్ర అప్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి విజయేందర్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యకమ్రంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ యడవల్లి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, మున్సిపాల్ కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, కోఅప్షన్ సభ్యులు చాపల సైదులు, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పేలపూడి బాలకృష్ణ, తేలపోలు శేఖర్, చిట్టిపోలు యశ్వంత్, చాపల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఈటెల రాజేంధర్ బేషరత్‌గా రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలి

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ చేసిన తప్పుడు ఆరోపణలకు బేషరత్‌గా రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే రాజేంధర్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పట్టణా ధ్యక్షుడు మహ్మద్ ఖుతు బోద్దిన్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలే కరులతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి 9సం.లుగా కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రభుత్వం చేసిన అక్రమాల మీద పోరాటం చేస్తున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అటువంటి నాయకుడు రేవంత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు.

## కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు మండల నోడల్ అధికారి చంటి గంగారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలు అన్నారు. గంభీరావుపేట మండలం గజసవింగవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం తొలిమెట్టులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యతో పాటు మానవీయ విలువలు పెంపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మన బడిలో కార్పోరేట్‌కు ధీటుగా అన్ని వసతులతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కాపరవేణి స్వాతిలతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలి

## మిల్లులు, ఐకెపిలను పరిశీలించిన డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త*



ఐకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ఎగుమతి చేసిన ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని డిఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు గ్రామంలోని గౌరు నారాయణ, వంశీసాయి రైసుమిల్లులను, త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లిలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాను ఆయన సందర్శించి కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరోజుకారోజు ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా దిగుమతి చేసుకుంటున్నారని రైతులు అపోహకు గురికాకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. 17శాతంలోపు తేమశాత ఉండేవిధంగా రైతులు చూడాలన్నారు. ధాన్యంలో తేమ, పొట్టు, రాళ్ల ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మిల్లర్లు తీసుకుంటున్నారని ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని కోరారు. ధాన్యం ఎగుమతి కోసం లారీ డ్రైవర్లు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాచేస్తే కఠినచర్యలు తీసుకుందామని హెచ్చరించారు. ఐకెపి కేంద్రాల నిర్వాహకులు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు. ఐకెపి కేంద్రాల వద్ద టర్పెన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సివిల్‌సప్లై డిటి రామకృష్ణారెడ్డి, ఆర్ఐలు సురేందర్ సింగ్, లింగాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పై తప్పుడు ప్రచారం చేసిన ఈటెల రాజేంధర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తొమ్మిది సం.లుగా కెసిఆర్ ప్రభుత్వం మీద కొట్లాడుతూ ప్రభుత్వం చేసిన అక్రమాల మీద యుద్ధం చేస్తూ ఎన్నో సార్లు జైలు పాలయిన రేవంత్‌రెడ్డి మీద తప్పుడు మాటలు మాట్లాడిన ఈటెల రాజేంధర్ నువ్వు పార్టీ మారి బిజెపిలో చేరావని తెలిపారు. కేంద్రంలో ఉన్నది బిజెపి ప్రభుత్వమే కదా..! ఎందుకు కెసిఆర్, కెసిఆర్ కుటుంబం మీద అనేక అరోపణలు చేసిన నువ్వు ఎందుకు వాటిని నిరూపించడం లేదని ప్రశ్నిం చారు. రేవంత్‌రెడ్డి పై మాట్లాడిన తప్పుడు మాటలకు ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ వెంటనే క్షమాపణ చెప్పాలని చెప్పకపోతే రాజేంధర్‌ని ఎక్కడ తిరగకుండా చెస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మల్లా పూర్ మండలాధ్యక్షుడు పోతు శేఖర్, ఎంపిటిసి మరిపెల్లి మల్లయ్య, సీనియర్ నాయకులు కోటగిరి ఆనంద్‌గౌడ్, సోమ నాగార్జునరెడ్డి, సరికెళ్ళ నరేష్, ఎడ్ల నవీన్, మినుగు నరేష్, సైదు గంగాధర్, మహేష్, రాకేష్, మదన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందమాంబ కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో పురోహితులు ఉదయం వేళల నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపి వేదమంత్రోచ్ఛరణాల మధ్య డప్పు చప్పులతో వీరబ్రహ్మేంద్ర స్వామి-గోవిందమాంబల కళ్యాణంను అంగరంగ వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవంను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంను జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఇల్లెందుల రాజు, ఉపాధ్యక్షుడు పూసల విష్ణు, కార్యదర్శి పూసల శ్రీనివాస్, కోశాధికారి వంగళ భక్తం, గ్రామ సర్పంచ్ బద్దం సుగుణ-రాజేష్, కార్యదర్శి ప్రశాంత్, ఎంపిటిసి బోగ వందన-గంగాధర్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు మార్‌శెట్టి రామాంజనేయులు, బలరాజం, జైడి చిన్నారెడ్డి, రఘుపతిరెడ్డి, కొమ్ములపల్లి గణేష్, కొండస్వామి భక్తులు, వీర బ్రహ్మేంద్ర స్వామి దీక్షాపరులు, కళాకారులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## సమాజంలో అసమానతలను తొలగించేందుకే విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుంది

### -కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ విఠలాచార్య

*ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :*



సమాజంలో అసమానతలను రూపుమాపి కులాల మధ్య అంతరాలను చెరిపేందుకు విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందని కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ విఠలాచార్య తెలిపారు. మండల కేంద్రంలోని విశ్వబ్రహ్మణ సంఘ భవనంలో వీరపట్నం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార సమితి ప్రముఖ్‌లు ఏర్పాటు చేసిన విశ్వహిందూ పరిషత్ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ధర్మమంటే మతం కాదని జీవన విధానమని తెలిపారు. పేదరికం, సామాజిక వర్గం అమాయకత్వాన్ని అసరాగా తీసుకుని విదేశి శక్తులు పరాయి మతస్థులు మత మార్పిడిలను ప్రోత్సాహిస్తున్నారాని అందోళన వ్యక్తం చేశారు. హిందూ ప్రచారకులు అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గోరక్ష ప్రముఖ్ వెంకన్న గోవు ప్రాముఖ్యతపై వివరిస్తూ గోవును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా సహ కార్యవాహ్ పోహర్ తుకారాం, జిల్లా ఉపాద్యక్షుడు గజం రాజు, మెట్‌పల్లి ప్రఖండ ప్రముఖ్ మర్రి భాస్కర్, నేమూరి సత్యనారాయణ, ఉటూరి ప్రదీప్, మల్లాపూర్ మండల విహెచ్‌పి ధర్మ ప్రసారా సమితి ప్రముఖులు, వీరపట్నం మండల ధర్మ ప్రచార సమితి ప్రముఖులు పాల్గొన్నారు.

# వేసవి దుక్కులతో ఎంతో మేలు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

పంటసాగు పూర్తయ్యాక వేసవిలో భూములు ఖాళీగా ఉంటాయి. ఈ సమయంలోనే భూసారం పెరిగేలా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని. సాధారణంగా మార్చి, ఏప్రిల్,మే వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. నీటి వసతి ఉన్న భూములు తప్ప వర్షాధారంగా పండించే భూములన్నీ వేసవికాలంలో ఖాళీగా ఉంటాయి. తొలకరి వర్షాలు కురిసే నాటికి భూమిని లోతుగా దుక్కులు చేసుకోవడం వల్ల భూమిపై పొరలు లోపలికి, లోపలి పొరలు భూ ఉపరితలానికి చేరుతాయి. దేసవి దుక్కుల వల్ల పంట పంటకు ఎంతో ప్రయోజనంగా ఉంటుంది. ఈ విధంగా చేయడం వల్ల వానాకాలం పంటలో తెగుళ్ళ, కలుపు మొక్కల నివారణకు ఉపయోగంగా ఉంటుంది. పత్తి ఏరిన తర్వాత రైతుల పత్తి కర్రలను కాలుస్తున్నారు. అంతే కాకుండా వేసవి దుక్కులు దున్నుతున్నారు. ఈ వేసవి దుక్కులతో కూడా మంచి లాభాలు ఉన్నాయని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ పేర్కొన్నారు. సరిపడా తేమ ఉన్న పొలాల్లో లోతుకు దుక్కులు చేసుకోవడంతో ప్రయోజనం ఉంటుందని క్షేత్రస్థాయిలో, గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**వేసవి దుక్కులతో లాభాలు..**

వేసవి ముందు భూముల్లో లోతు దుక్కులు



దున్నించు కోవడం వలన అనేక లాభాలు ఉన్నా యని వ్యవసాయాధికారులు పేర్కొ ంటున్నారు. వచ్చే వానాకాలం(ఖరీఫ్)లో సాగుచేసే పంటలకు ఇప్పటి నుండే రైతులు భూములను సిద్ధం చేసుకుంటున్నారు. జొన్న సాగు చేసిన నేలల్లోనే జొన్న సొప్పును రొటవేటర్ వేసి దుక్కులను రైతులు ప్రారంభిస్తుంటారు.పంట వ్యర్థాలు భూమిలోపల కలిసిపోవడం వలన సేంద్రీయ ఎరువుగా మారి భూసారం పెరుగుతుంది. లోతు దుక్కిని నీరు పెట్టిన తర్వాత చేయించాలి. నీరు పెట్టడం వలన భూమిలో ఉన్న గడ్డి విత్తనాలు మొలకెత్తుతాయి. దీంతో సగం కలుపు నివారణ జరుగుతుంది. వేసవి ముందు లోతు దుక్కులతో పంటకు హాని కలిగించే నిద్రావస్థలో ఉన్న క్రిమి కీటకాలు బయటకు వచ్చి ఎండకు చనిపోతాయి. అంతేకాక పక్షులు ఆహారంగా తీసుకుని క్రిమి టీకాలను ఏరివేస్తాయి. లార్వా దశలోని పురుగులు చలిపోతాయి.

**దుక్కితో సారవంతమైన మట్టి పైకీ...**

**... నేలల్లో పెరగనున్న భూసారం**

**... అధిక దిగుబడులు**

**... వ్యవసాయాధికారుల సూచనలు**

లోతుగా దుక్కిదున్నడం వలన భూమి లోపల నుండి పోయిన సారవంతమైన మట్టి పైకి వచ్చి సమాంతరంగా మారుతుంది. దీంతో వర్షపు నీరు ఎక్కువగా నిలిచి భూమిలోని పోషకాలు కొట్టుకుపోకుండా ఉంటాయి. ప్రధానంగా దుంప



పంటలు సాగు చేసే భూమిలో లోతు దుక్కులతో నేల వదులుగా మారుతోంది. దీంతో దుంప పెరిగేందుకు అవకాశం ఉంటుంది. లోతు దుక్కితో భూమిలోపల ఉండే గడ్డి విత్తనాలు పైకి వచ్చి సూర్యరశ్మికి ఎండిపోతాయి. దీంతో కలుపు సమస్య లేకుండా పోతుంది. ఎరువులు సమ పాళ్లలో నేలకు అందుతాయి.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని వడ్తాల్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి ఆదివారం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని లక్షల ఎకరాల్లో వరిసాగు జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసఆ మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రామ్‌రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు యోగేష్ చారి, స్థానిక సర్పంచ్ విఠల్‌రెడ్డి, ఎంపిటిసి బాపురావు, ఉప సర్పంచ్ పోతన్న, బోరేగామ్ సర్పంచ్ అమృత మురళి, పీఏసిఎస్ సీఈవో సాయరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లన్న యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్లు, ఆత్మ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :




సమాజంలో ప్రతీ ఒక్కరూ కుల,మత,వర్ణ,లింగ బేదాలు లేకుండా అందరం సమానమేనని చాటిచెప్పిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలకు మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, మాజీ డిసిసిబి చైర్మెన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు డాక్టర్ సుభాష్‌రావు, వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వర జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని, సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘ కార్యదర్శి మనోజ్ యాదవ్, రైతు సమన్వయ వార్డు అధ్యక్షులు పిండి శ్రీనివాస్, వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టీజీసెట్ ప్రవేశపరీక్ష

ముధోల్, ప్రభాతవార్త :



సాంఘీక సంక్షేమ, గిరిజన, మహాత్మాజ్యోతిబాపూలే బీసీ సంక్షేమ, టీఎస్ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన టీజీసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ముధోల్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, మహాత్మాజ్యోతిబాపూలే, గిరిజన గురుకుల పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు ఉదయం నుంచి పరీక్ష కేంద్రాలకు తమ పోషకులతో కలిసి తరలివచ్చారు. సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల్లో 504 మందికి 482 మంది విద్యార్థులు హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా గిరిజన కళాశాలలో 504 మంది విద్యార్థులకు 483 మంది విద్యార్థులు హాజరు కాగా 21 మది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా జ్యోతిబాపూలే 240 మందికి 235 మంది విద్యార్థులు హాజరు కాగా ఐదుగురు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి అల్లోల దంపతులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



విశాఖ జిల్లా సింహాచల పుణ్యక్షేత్రంలో వరాహ నరసింహ స్వామి చందనోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అటవీ, పర్యావరణ,న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన సతీమణి విజయలక్ష్మిలు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రాల ఆశీర్వాదంతో స్వామివారి ప్రసాదాన్ని ఆలయ అధికారులు మంత్రి దంపతులకు అందజేశారు. అంతకుముందు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మెన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాన్ని అందజేశారు.

## గురుసహాయబ్ మందిర నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు

నేరడిగొండ, ప్రభాతవార్త :



నేరడిగొండ మండల కేంద్రం లోని కిష్టాపూర్ గ్రామంలో గురు సహాయబ్ మందిరం నిర్మించ డానికి తనవంతు సహాయంగా జడ్పీటీసీ అనీల్ జాదవ్ 5 లక్షల రూపాయలను గ్రామస్థులకు ఆదివారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అనీల్ జాదవ్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మదన్‌సింగ్, ప్రతాప్ నాయక్, కారోబారి అదక్‌సింగ్, కైలాష్ సేట్, బిసన్‌సింగ్, మోహన్‌సింగ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దోభీఘాట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**- రూ. 2 కోట్ల నిధులతో దోభీఘాట్ ఏర్పాటు**

**- నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలో రజకుల సంక్షేమానికి ధర్మసాగర్ చెరువు వద్ద నిర్మించనున్న దోభీఘాట్ నిర్మాణానికి ఆదివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ఇతర అధికారులు, నాయకులు, రజకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. రజకుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, నిర్మల్ జిల్లా కేంద్రంలో



అధునాతన దోభీఘాట్ ఏర్పాటుచేసేందుకు పట్టణ రజక సంఘం కమిటీతో కలిసి స్థలాన్ని పరిశీలించి చర్చించారు. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహాయ సహకారాలతో రూపాయలు 2 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని మున్సిపల్ చైర్మెన్ తెలిపారు. త్వరలోనే మంత్రి చేతుల మీదుగా ధర్మసాగర్ చెరువు వద్ద అధునాతన ధోబీ ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభ కార్యక్రమం ఉంటు ందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రజక సోదరులకు ఉచిత విద్యుత్‌ను అంది స్తుందన్నారు. ఇందులో ఏఈ హరి భూషణ్, స్థానిక కౌన్సిలర్ ఖాజా మాజిదొద్దీన్, రజక సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమానికే మార్కెట్ కమిటి సేవలు

## - మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మార్కెట్ కమిటి సేవలందిస్తుందని నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్ అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మారె ్కట్ కమిటి పాలకమండలి నిర్వహించిన మొట్ట మొదటి సర్వ సభ్యసమావేశంలో మాట్లాడుతూ స్థానిక మార్కెట్ యార్డులో గానీ, మార్కెట్గోదాంలోగానీ రైతులు ధాన్యం ఎండబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి మొట్టమొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు, రైతుల తర్వాతనే ఇతర వర్గాలవారికి అవకాశం ఇస్తామన్నారు. మార్కెట్ పరిధిలోని నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లోని 39 గ్రామాలలో రైతులు ఏ సమస్య అయినా, ఇబ్బందులున్నా తమ పాలకవర్గందృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. మార్కెట్ కమిటి విధులకు అనుగుణంగా రైతులకు కావలసిన అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నేడు జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను వివరిం చారు. స్థానిక మారె ్కట్ యార్డులో పశువుల సంత పునరుద్దరణకు, జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చిల్లేప ల్లి వద్ద తొలగించిన చెక్పోస్టును తిరిగి ఏరా ్పటు చేయాలని, మార్కెట్ యార్డులో తొలగించిన విద్యుత్ స్థంభాల కా రణంగా విద్యుత్ సరఫరా, మంచినీటి బోరు పునరుద్ధరణకు, ప్రతి ధాన్య ం వ్యాపారి గ్రేడింగ్ లైసెన్స పొందాలని, రైతులను ప్రోత్సహించేందుకు ఉత్తమ రైతులను గుర్తించి సన్మానించాలని, నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి, 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణాన్ని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో నిర్మాణం చేపట్టాలని సర్వ సభ్య సమావేశం తీర్మానించినట్లు వివరించారు. తన నియామ కానికి సహకరించిన శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డికి, ఉమ్మడి మండలాల ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సోమగాని మురళి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పాలకమండలి సభ్యులు మహ్మద్ రఫీక్, ఎల్.నాగార్జున, బాణోతు బాలు, తుమ్మలో సైది రెడ్డి, గంట సైదులు జ్యోతి, అందె లక్ష్మినారాయణ, షేక్ సైదులు, పొలిశెట్టి వినయ్కుమార్, సత్య నారాయణ, మార్కెట్ కార్యద్శి చీనానాయక్, సూపర్వైజర్లు ప్రతాప్,అనిల్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి



*ఆలేరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెచ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని భువనగిరి పార్లమెంట్ సబ్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యలు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పటేల్గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా బావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడం సంజీవరెడ్డి, ఎల్లం సంజీవరెడ్డి, గ్రామసర్పంచ్ పద్మయాదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం అద్యక్షులు గ్యార నరేస్, ఎంపీటీసీ అరె ప్రశాంత్, నల్ల సంపత్, బంద్రు జహంగీర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రగులుతున్న బిఆర్ఎస్ వర్గపోరు

## కొత్తగా పార్టీలో చేరినవారికి పదవులు,పాత నాయకులకు అవమానాలు

*చింతపల్లి, 23ఎప్రిల్, ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్గపోరు మొదలైంది. కొత్త ఒక వింత పాత ఒక రోత అన్నట్లుగా కొత్తగా పార్టీలో చేరినవారికి ప్రాముఖ్యం ఇస్తూ గ్రామ బిఆర్ఎస్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా కొత్తవారికి పదవులు కట్టబెట్టడంపై సీనియర్ కార్యకర్తలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ముందొచ్చిన చెవులకంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి అనే సామేతను నిజం చేస్తూ పార్టీ కార్యక్రమాలలో వారికే అగ్ర తాంబూలం ఇవ్వడంతో కష్టపడేవారికి గుర్తింపు కరువైందని నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. గ్రామ శాఖ అధ్యక్ష పదవి ఇవ్వడంతో మండల పార్టీ పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కార్యకర్తలు.





మొదటినుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,అహర్నిషలు శ్రమిస్తున్న గ్రామ నాయకులకు , మండల పార్టీపెద్దలు సమాచారం ఇవ్వకుండా ,కొత్తగా పార్టీలో చేరిన వ్యక్తులకు పదవులు కట్టబెట్టడంపై విభేదాలు రగులుతున్నాయి.కుర్మేడ్ గ్రామంలోని కొందరు బిజెపి, టిడిపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే సమక్షంలో చేరడంతో,మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు నూతన వ్యక్తులకు వత్తాసు పలుకుతూ, వారికే మద్దతు ఇస్తూ ఉండటంతో వర్గ పోరు మొదలైంది.పాత వ్యక్తిని తొలగిస్తున్నట్లుగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ శాఖ అధ్యక్ష పదవి కొత్తవారికి ఇవ్వడంతో కార్యకర్తలు అసహనంతో ఉన్నారు. ఎమ్మెల్యేల అండదండలతో పాత నాయకులను , కార్యకర్తలను పట్టించుకోకపోవడమే కాకుండా చులనకగా చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది సరైన పద్దతి కాదని అంటున్నారు. ఇప్పటికైనా పార్టీ బాధ్యులు మేలుకుని కొత్త, పాత వారి అనే తారతమ్యాలు లేకుండా అందరూ ఒకే తాటిపై నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇంతకు ఈ సమస్య మండల పార్టీ పెద్దలు ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాలి.కాగా విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో ఇరువర్గాలను సంధి చేసే పనిలో పడ్డారు.

# కార్మికులకు శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదుః బాదే నర్సయ్య

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 23ః*



సంపద కొంత మంది చేతిల్లో ఉండి ఉత్పత్తిలో చేసిన కార్మికులు అర్ధాకలితో ఉంటున్నారని శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని ప్రజా నాట్య మండలి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సూర్యాపేట జిల్లా కార్యదర్శి బాదే నర్సయ్య అన్నారు. అదివారం హాలియాలో కార్మికులతో ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ కార్మికులు చెమట చుక్కలు రాలితేనే కడుపు నిండుద్దని, శ్రామికుల వల్ల దేశానికి సంపద వనకూరుతుందని, ఎన్నో కట్టడాలు, భవనాలు, యంత్రాలు కార్మికుల విజయంగా భావిస్తున్నామన్నారు. నాగార్జునసాగర్ డ్యాం కార్మికుల శ్రమ శక్తితో నిర్మాణం జరిగిందని అందువల్ల మానవ దేవాలయంగా అభివర్ణాస్తారన్నారు. భారతదేశంలోని భూములన్ని జాతీయం చేయాలని, పెద్ద పెద్ద ఇండస్ట్రీలను ప్రభుత్వమే నిర్వహించాలని, మూసివేసిన ఫ్యాక్టరీలను తెరిపించాలని, నేటి నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రవి, శ్రీను, సుగుణ, జ్యోతి, సైదమ్మ, మంగమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముసిబడ్డుతండలో టిడిపి సభ్వత్వ నమోదు

*నేరేడుచర్లరూరల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పులగంబండ గ్రామపంచాయితీపరిధిలోని ముసిబడ్డుతండలో ఆదివారం తెలుగుదేశం పార్టీఇంటింటి కార్యక్రమంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు ఇంజమూరి వెంకటయ ్య, గ్రామపంచాయితీ అధ్యక్షుడు లావుడ్య నాగార్జుననాయక్, టిడిపి నాయకులు బాణోతు జనార్ధన్, బాణోతు సైదా, బాణోతు విజయ్, భూక్య శ్రీను,బాణోతు పాండు, బాణోతు శ్రీను, బాణోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తేనేటి విందులో పాల్గొన్న బిల్యానాయక్

*చింతపల్లి, 23ఎప్రిల్, ప్రభాతవార్త:*

రంజాన్ పర్వదినం సందర్భంగా చింతపల్లి మండల గొడకొండ్ల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు రహీం తమ ఇంట్లో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్ పాల్గొన్నారు. రంజాన్ పండుగ ఎంతో ప్రాముఖ్యతతో కూడకున్న పండుగఅని , ముస్లీం సోదరులంతా అల్లా ఆశిస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దేల కృష్ణయ్య, మాజి సింగిల్ విండో డైరెక్టర్ అంగిరేకుల జగదీశ్, ఇమ్రాన్ వహీద్, హైమద్, శివ, జైపాల్నాయక్ , తదితరులు పాల్గొ న్నారు.

